


16వ పేజీలో...

అయోధ్య రాముని ప్రాణప్రతిష్ఠ సందర్భంగా పర్ణశాలలో ప్రత్యేక పూజలు

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

మంగళవారం 23, జనవరి 2024 16 పేజీలు

# ఆద్యంతం రామమయం







- శ్రీరామ శోభాయాత్రలో పాల్గొని తరించి పులకరించిన భక్తజనం
- శోభాయమానంగా ప్రచార రథ శోభాయాత్ర
- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు
- ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన డోలు వాయిద్యం
- రథంలోని స్వామివారికి భక్తుల నీరాజనం

2 లో..

భద్రాచలం, ప్రభాతవార్త : శ్రీరాముని జన్మభూమి అయోధ్యలో శ్రీరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా భారతదేశ వ్యాప్తంగా కోట్లాది మంది భక్తులు ఆద్యంతం .. శ్రీరామ నామజపం పటిస్తూ శ్రీరాముని సేవలో తరించారు. భద్రాచలం డివిజన్ వ్యాప్తంగా ఊరూ.. వాడ తేడా లేకుండా ప్రతి గ్రామంలోను, సోమవారం ఉదయం నుంచే భక్తులు కాషాయ జెండాలు చేతబూని రోడ్లపైకి వచ్చి జై శ్రీరామ్.. జైజై శ్రీరామ్ నామాన్ని స్మరిస్తూ ఊరేగింపుగా ర్యాలీలు నిర్వహించారు. అనేక చోట్ల రాముని పుట్టిన ప్రదేశంలో బాలరామ విగ్రహ ప్రాణ ప్రతిష్ఠతను ఉద్దేశించి అన్నదానం కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయం బాలరాముని ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాన్ని పురస్కరించుకుని శ్రీసీతారామచంద్రస్వామి వారి సన్నిధిలో ఉదయం 7 గంటల నుంచి 7.30 నిముషాల వరకు నిత్యాకళ్యాణ (బేడా) మండపంలో శ్రీస్వామి వారికి అర్చకస్వాములు సువర్ణ పుష్పార్చన కార్యక్రమాన్ని శాస్త్రసోక్తంగా నిర్వహించారు.



2వ పేజీలో...

- అధికారులు హెచ్చరించినా ఆగని నిర్మాణం
- గతంలో కూల్చివేస్తే ఇప్పుడు మరలా నిర్మాణం
- నేడో రేపో ప్రారంభించేందుకు ప్రయత్నం

## అడ్డూఅదుపు లేకుండా అక్రమ కట్టడాలు

పాల్వంచ, జనవరి 22 - ప్రభాతవార్త:

ఇదేదో మారుమూల ప్రాంతంలో జరిగే అక్రమ నిర్మాణం అయితే అధికారులు చూడట్లేదని చెప్పవచ్చు... అధికారులకు తెలియకుండా రాత్రికి రాత్రే కట్టడాలు చేస్తున్నారని చెప్పినా ఒక లెక్క ఉంటుంది. కానీ... దర్జాగా జాతీయ రహదారి పక్కన అది కూడా కలెక్టరేట్‌కు కూతవేటు దూరంలో జరిగే నిర్మాణం అయితే మరీ విడ్డూరమనే చెప్పవచ్చు.



2వ పేజీలో...

రాహుల్‌గాంధీ భారత్ జోడో న్యాయ యాత్రపై

## బీజేపీ గుండాల పిరికిపంద చర్య

- మాజీ రాజ్యసభ సభ్యులు హన్మంతరావు విమర్శ
- ఖమ్మంలో కాంగ్రెస్ నిరసన ర్యాలీ




16వ పేజీలో...

## జిల్లా, బ్లాకుల అభివృద్ధికి కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలి

- గణతంత్ర వేడుకలకు 24వ తేదీలోగా పనులు పూర్తిచేయాలి
- ఈ నెల 25న దిశా కమిటీ సమావేశం
- జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల

# ఆద్యంతం.. రామమయం

(మొదటి పేజీ తరువాయి..)

బేడా మండపంలో పురుషోత్తంపల్లి గ్రామానికి చెందిన గరుడాద్రి కోలాట భజన మండలి ఆధ్వర్యంలో యువతులు చేసిన డోలు వాయిద్యం భక్తులను మంత్రముగ్ధులను చేసింది. శ్రీరాముల వారి ప్రచార రథాన్ని ప్రత్యేక పుష్పాలంకరణ చేసి శోభాయాత్రకు సిద్ధంగా చేయగా అర్చకస్వాములు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి కొబ్బరికాయ కొట్టి స్వామి వారి శోభాయాత్రను ప్రారంభించారు. ప్రచార రథం ముందు మహిళల సాంస్కృతిక నృత్యాలు, డోలు వాయిద్యాలు, కోలాట నృత్యాలు, శ్రీరామ గీతాలాపన, అర్చకస్వాముల వేదమంత్రోచ్చరణాల నడుమ భక్తులు శ్రీరామ జయ రామ జయ జయ రామ నామ స్మరణలతో ఊరేగింపు సాగించారు. ఈ మేరకు భక్తులకు అసౌకర్యం కలుగకుండా అధికారులు పలు ఏర్పాట్లను చేపట్టారు. ఈ శోభాయాత్ర తానీషా కళ్యాణమండపం, ఏఎస్పీ కార్యాలయం మీదుగా అంబేద్కర్ సెంటర్ నుండి తిరిగి ఆలయం వద్దకు చేరింది. ప్రచార రథంలో ఉన్న స్వామి వారికి భక్తజనం హారతులతో నీరాజనం పలికారు. పట్టణ ప్రముఖులు, భక్తులు కాషాయ జెండాలతో చేతపట్టుకుని స్వామి ప్రచార రథం ముందు శ్రీరామ జయ రామ జయ జయ రామ అనే నామజపంతో నడిచారు. ట్రాఫిక్ పోలీసు అధికారులు యాత్రకు వాహనదారుల వలన ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు జాగ్రత్త చర్యలు చేపట్టారు. రథయాత్రలో పాల్గొన్న భక్తులకు పలు స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో ఉచితంగా మజ్జిగ ప్యాకెట్లు, ప్రసాద వితరణ కార్యక్రమాలను నిర్వహించారు. అదేవిధంగా దేవస్థానంలో ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు సంక్షేమ రామాయణ హవనం నిర్వహించారు. సాయంత్రం 4 గంటల నుండి 5.30 నిమిషాల వరకు ఆలయ ప్రాంగణంలో సుందరకాండ పారాయణం నిర్వహించారు. సాయంత్రం 5.30 నిమిషాల నుండి ఆలయ ప్రాంగణంలో దీపోత్సవ కార్యక్రమంగా శాస్త్రోక్తంగా నిర్వహించారు. సోమవారం స్వామి వారి దర్శనార్థం విచ్చేసిన భక్తులందరికి బెల్లం పొంగలి ప్రసాదంను ఉచితంగా అందజేశారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు దేవస్థానంలోని నిత్యాన్నదాన సత్రంలో అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

**-నయనానందకరంగా రామయ్య కళ్యాణం**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం నయనానందకరంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకొని వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణ గావించారు.









# అడ్డూఅదుపు లేకుండా అక్రమ కట్టడాలు

(మొదటి పేజీ తరువాయి..)



అధికారులకు ఈ నిర్మాణం ఎందుకు కనిపించడం లేదా... అయినా ఈ రహదారి మీద నుంచే జిల్లా అధికారులు నిత్యం ప్రయాణిస్తానే ఉంటారు... కానీ ఎవరికీ ఈ నిర్మాణం కనిపించలేదా.. లేక కనిపించినా తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారా అంటూ ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. పాల్వంచ కేఎస్ఎం వద్ద జాతీయ రహదారి పక్కన ఉన్న దాబాలకు ఆనుకొని 300 గజాల పొడవు, 80 గజాల వెడల్పులో భారీ నిర్మాణమే జరుగుతోంది. అయితే ఈ నిర్మాణానికి ఎటువంటి అనుమతులు లేవు. అక్రమంగా నిర్మాణాలు చేస్తున్నారు. ఈ విషయంపై గతంలో మున్సిపల్ అధికారులు హెచ్చరించారు. నిర్మాణాన్ని కూడా కూల్చివేశారు. అయితే కొన్ని రోజులు ఎలాంటి నిర్మాణాలు చేపట్టలేదు. తాజాగా మరలా అదే స్థానంలో ఈ నిర్మాణ పనులు మరీ జోరందుకున్నాయి. అక్రమ కట్టడాలు చేస్తున్నా అధికారులు ఎందుకు యాక్షన్ తీసుకోవడం లేదని ప్రశ్నిస్తున్నారు. అయితే నేడో రేపో ఈ భవనాన్ని ప్రారంభించేందుకు హడావుడిగా పనులు చేస్తున్నట్లు అర్థమవుతోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ నిర్మాణంపై యాక్షన్ తీసుకోవాలని, అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలని మున్సిపాలిటీ ప్రజలు కోరుతున్నారు. ఈ సంఘటనను చూసిన చాలా మంది అక్రమార్కులు తమ నిర్మాణ పనులు మొదలుపెట్టినట్లు తెలుస్తోంది.

# బీజేపీ గుండాల పిరికిపంద చర్య

**ఖమ్మం, జనవరి 22, ప్రభాతవార్త :**

రాహుల్‌గాంధీ భారత్ జోడో న్యాయ యాత్రపై బీజేపీ గుండాల దాడి హేయమైన చర్య అని కాంగ్రెస్ సీనియర్ నేత మాజీ రాజ్యసభ సభ్యులు వి హన్మంతరావు సోమవారం విమర్శించారు. జిల్లా, నగర కాంగ్రెస్ కమిటీల అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మహ్మద్ జావేద్ ఆధ్వర్యంలో బీజేపీ చర్యలకు నిరసనగా రాత్రి కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు వి హన్మంతరావు, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహ్మద్ జావేద్‌లు మాట్లాడుతూ... ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ భారత్ జోడో న్యాయ యాత్ర చేస్తున్న సందర్భంగా ప్రజల నుంచి వస్తున్న అనూహ్య స్పందనతో బెంబేలెత్తిపోయిన బీజేపీ గుండాలు అస్సాంలోని సోనిత్‌పూర్ జిల్లాలో దాడికి పాల్పడ్డారని, బీజేపీ కార్యకర్తలు గుండాలు చేసిన దాడిని సభ్య సమాజం తీవ్రంగా ఖండిస్తూ... రాహుల్‌గాంధీ పైన జరిగిన దాడి ప్రజాస్వామ్యంపైన జరిగిన దాడిగా హ్యాపీ వర్ణించారు. ఈ దాడిని ఖండిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమంలో భాగంగా ఖమ్మం జిల్లా కేంద్రంలోని దర్గా చౌక్ నుండి జడ్పీ సెంటర్‌లోని డీఆర్ బీఆర్ అంబేద్కర్ చౌరస్తా వరకు నిరసన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగండ్ల దీపక్ చౌదరి, జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా ఐఎన్‌టీయూసీ సేవాదళ్, కిసాన్, మైనార్టీ, ఎస్సీ సెల్ అధ్యక్షులు కొత్తా సీతారాములు, గౌస్, శేఖర్ గౌడ్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, బొడ్డు బొందయ్య, రాష్ట్ర ఓబీసీ సెల్ నాయకులు వడ్డెబోయిన నర్సింహారావు, పీసీసీ సభ్యులు వడ్డె నారాయణరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు గజ్జెళ్ళి వెంకన్న, కొంటెముక్కల నాగేశ్వరరావు, ఖమ్మం కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ జోహరా ముక్తార్, కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వర్లు, దుద్దుకూరు వెంకటేశ్వర్లు, లకావత్ సైదులు నాయక్, మిక్కిలినేని మంజుల, పాకలపాటి విజయనిర్మల, గజ్జల లక్ష్మీ, పల్లెబోయిన భారతిచంద్రం, మహమ్మద్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్, కూల్ హోమ్ ప్రసాద్, రషీద్, మిక్కిలినేని నరేంద్ర రబ్బానీ, నగర మైనార్టీ, ఎస్సీ, ఓబీసీ సెల్ అధ్యక్షులు అబ్బాస్‌భాయ్, డి శంకర్, బాణాల లక్ష్మణ్, కాళంగి కనకరాజు, వాసీం, చింతల ఉపేందర్, కిలారి అనిల్, రెహ్మాన్, దొడ్డా ప్రవీణ్‌చౌదరి, నజీర్, గుర్రం రాకేష్, మందపల్లి నాగమణి, కొత్తపల్లి పుష్ప తదితర నాయకులు పాల్గొన్నారు.



# ఊరువాడ శ్రీరామ జపం

**పినపాక, జనవరి 22, ప్రభాతవార్త**



అయోధ్యలో సోమవారం బాల రాముని ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం నేపథ్యంలో మండల వ్యాప్తంగా ఉన్న దేవాలయాలు భక్తులు కిక్కిరిసాయి. భక్తులు తెల్లవారు జామునే లేచి ముంగిళ్లలో ముగ్గులు వేశారు. ఇండ్లలో పండుగ వాతావరణంతో భక్తి శ్రద్ధలతో గడిపారు. ఈ కార్యక్రమం టీవీల్లో, ఫోన్లలో ప్రత్యక్షంగా చూసేందుకు ఆసక్తి చూపారు. సాయంత్రం ప్రతి ఇంటి ముందు ఐదు దీపాలు వెలిగించారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదానం ఏర్పాటు చేశారు. మండల పరిధిలోని టి.కొత్తగూడెం, ఉప్పాక, జానంపేట, పినపాక, సీతంపేట, ఇ.బయ్యారం, పలు గ్రామాల్లో గల దేవాలయాల్లో ఆలయ కమిటీ నిర్వాహకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల వ్యాప్తంగా ఆలయాల్లో శ్రీరామ నామ జపం మారుమోగింది.

# తల్లాడలో వైభవోపేతంగా శోభాయాత్ర

### - రామానుజవరంలో అన్నదానం

*తల్లాడ, జనవరి 22, ప్రభాతవార్త*

అయోధ్యలోని కోదండ రామ ప్రతిష్ఠ, రామ్‌లల్ల విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం సందర్భంగా తల్లాడ మండల వ్యాప్తంగా శోభయాత్ర కార్యక్రమం కన్నుల పండువగా నిర్వహించారు. తల్లాడలోని గురుస్వామి ఆధ్వర్యంలో విచిత్ర వేషధారణతో ప్రదర్శన







కార్యక్రమం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. స్వయంగా గురుస్వామి (రంగారావు) ఆధ్వర్యంలో కళాకారులు విచిత్ర వేషాధారణలో భక్తలను అలరింపజేశారు. డిజే సౌండ్ల మధ్య మహిళలు కోలాటాలతో ప్రదర్శన నిర్వహించారు. తల్లాడ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక ట్రాక్టర్‌పై కోలాటాల నడుమ విగ్రహాన్ని ఊరేగింపు చేశారు. అన్నారుగూడెంలో పూజా కార్యక్రమాలు నిర్వహించగా రామానుజవరంలో సర్పంచ్ శీలం కోటారెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నంబూరి నారాయణరావు, బొడ్డు రామలక్ష్మణ్, బొడ్డు వెంకటేశ్వరరావు, దగ్గుల శ్రీనివాసరెడ్డి, దగ్గుల భద్రారెడ్డి, మద్ది రామయ్య, దుంపల శ్రీను, గుండ్ల వెంకటేశ్వర్లు, చల్లా లక్ష్మయ్య, కొమ్మినేని రామయ్య పాల్గొనగా గురుస్వామితో ఫొటోలు దిగేందుకు భక్తులు పోటీపడ్డారు.

# జైశ్రీరామ్ నినాదాలతో మారుమ్రోగిన కోదండ రామాలయం

*వైరా,జనవరి22,ప్రభాతవార్త:*

అయోధ్య రామాలయ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని శ్రీకోదండ రామాలయం, శ్రీమహాలక్ష్మమ్మ అమ్మవారి దేవాలయం రామామయంగా మారింది. దక్షిన అయోధ్యగా పేరొందిన భద్రాచల సమీప ప్రాంతం కావడంతో అయోధ్య రామాలయ









ప్రారంభం హర్షాతిరేకాలు మిన్నంటాయి. సోమవారం కోదండ రామాలయంలో శుభవేడుక కార్యక్రమంలో భాగంగా ఆలయంలో వేంచేసిన రామచంద్రస్వామి వారి దివ్యమూర్తులకు ఉదయం 7గంటలకు పంచామృతాభిషేకం, పంచసూక్త స్వపనం నూతన వస్త్ర విశేష అలంకరణ, ఉదయం 9గంలకు శ్రీరామ సహస్రనామావళి సహిత తులసి దళర్చిన, అష్టోత్తర శతనామావళి జత పుష్పార్చన నివేదన మంత్రపుష్పం జరిగాయి. శ్రీకోదండ రామాలయం చైర్మన్ మిట్టపల్లి సత్యంబాబు విశ్వహిందు పరిషత్ వికాస తరంగిణి హనుమాన్ చాలిసా భక్త బృందం ఆధ్వర్యంలో రామ పతాకాలు చేబూని కండువాలు ధరించి జై శ్రీరామ అంటూ శోభయాత్ర నిర్వహించారు. అయోధ్య రామాలయ ప్రారంభోత్సవంపై ప్రజల్లో ప్రచారం జరిపేందుకు విశ్వహిందూ పరిషత్ పట్టణవ్యాప్తంగా జెండాలు ఏర్పాటు చేశారు. సోమవారం అయోధ్యలో జరిగే రామాలయ ప్రారంభోత్సవం కవరేజ్‌ను లైవ్‌లో చూపేందుకు కోదండ రామాలయంలో భక్తులకు ఎల్ఈడి ఏర్పాటు చేశారు. ప్రతిష్ట మయాన్ని టివిల్లో చూసి కేరింతలు కొడుతూ చప్పట్లతో జై శ్రీరామ్ జై శ్రీరామ్ అంటూ పులకరించిపోయారు. అనంతరం భక్తులకు శ్రీరామ ముద్రణలను అక్షింతలను అందించారు. అనంతరం రామాలయంలో రామనామ సంకీర్తనలు, భజనలు శ్రీరామ భక్త మహిళా బృందం వారిచే సామూహిక శ్రీవిష్ణు సహస్రనామం స్తోత్రం హనుమాన్ చాలీసా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదం అందించారు. దేవాలయాల్లో ప్రత్యేక పూజలతో పాటు ఇంటింటా దీపాలు వెలిగించారు. ప్రతి ఇంటిపై జైశ్రీరామ్ జెండాలను ఆవిష్కరించారు. ఇంటి ముందు రంగురంగులతో జై శ్రీరామ్ అంటూ ముగ్గు వేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మాదినేని సునీత, వనమా విశ్వేశ్వరరావు, బండారు భాస్కర్‌రావు, అనుమోలు భాస్కర్‌రావు, రాయపూడి వెంకటేష్, మిట్టపల్లి శ్రీనివాసరావు, నూకల శ్రీనివాసరావు, వజినేపల్లి చక్రవర్తి, గజ్జల కృష్ణ, గజ్జల మణి, యండ్రపుడి శంకర్‌రావు, శ్రీరామ భక్త మహిళా బృందం, కొప్పురావూరి ఝాన్సి, రంగా వాసవి, మిట్టపల్లి రాజ్యలక్ష్మి, మిట్టపల్లి మంజుల, మాదినేని నాగరాణి, వజినేపల్లి సునీత, మిట్టపల్లి మహాలక్ష్మి, శ్రీరామ భక్తులు పాల్గొన్నారు.

## తాటిపూడిలో రాములోరి కళ్యాణం

*వైరా,జనవరి22,ప్రభాతవార్త:*

వైరా మండలం తాటిపూడి గ్రామంలో అయోధ్యలో రామ మందిరం ప్రారంభోత్సవం సందర్భంగా గ్రామంలో రాములోరి కళ్యాణాన్ని నిర్వహించారు. ఉదయం నుండి పెద్ద ఎత్తున భక్తులు ఆలయం వద్దకు చేరుకొని పూజలు నిర్వహించారు. ఆలయం మొత్తం శ్రీరామనామంతో మారుమ్రోగింది. యువజన కాంగ్రేస్ నాయకులు జవ్వాజి నాగరాజు, జవ్వాజి అశ్విని దంపతులుప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జవ్వాజి నాగరాజు మాట్లాడుతూ రాములోరి కళ్యాణమంటే లోక కళ్యాణమని, అయోధ్యలో రామ మందిరం ప్రారంభోత్సవం సందర్భంగా పెద్ద ఎత్తున గ్రామంలో ప్రజలు పూజలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ నాయకులు జవ్వాజి నాగరాజు, దంపతులు తాతా నిర్మల, తాటికొండ శ్రీనివాసశాస్త్రి, జవ్వాజి రాంబాబు, ఏపూరి శ్రీనివాసరావు, జవ్వాజి నాగేశ్వరరావు, రేగళ్ళ నాగమణి, సంపసాల శ్రీనివాసరావు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## తల్లాడలో లెనిన్ శత వర్ధంతి వేడుకలు



*తల్లాడ, జనవరి 22, ప్రభాతవార్త*

పోరాట యోధుడు లెనిన్ శత వర్ధంతిని ఐఎఫ్‌టియు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రమైన తల్లాడలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లెనిన్ చిత్రపటానికి హాజరైన కార్యకర్తలు పుష్పాలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు డి. శ్రీనివాసరావు, తల్లాడ బ్రాంచి కమిటి అధ్యక్షులు పఠాన్ నాగుల్‌మీరా, వెంకటేశ్వర్లు, మీరా, నాగయ్య, కృష్ణ, రాము, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఊరూరా పండుగ వాతావరణం ఇంటింటా రామ నామం



*అన్నపురెడ్డిపల్లి, జనవరి 22, ప్రభాతవార్త*

అయోధ్యలో బాల రాముని ప్రాణప్రతిష్ఠ సందర్భంగా మండల వ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొంది. మండలంలోని రామాలయాల లో తెల్లవారు జామునుంచే స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలకేంద్రంలోని రామాలయంలో రాములవారి పాదుకల ప్రతిష్ఠ ఘనంగా నిర్వహించారు. అయోధ్యలోని బాల రాముని ప్రాణప్రతిష్ఠా కార్యక్రమాలను భక్తులు వీక్షించేందుకు ఆలయాలలో ఏర్పాట్లు చేశారు. ఆలయ ప్రాంగణంలో కమిటీ సభ్యులు అన్నదానం నిర్వహించారు.

## దొంగతనం కేసులో నిందితునికి శిక్ష

*అన్నపురెడ్డిపల్లి, జనవరి 22, ప్రభాతవార్త*

మండల పరిధిలోని జానకీపురం గ్రామ శివారులో గల సత్తెమ్మ తల్లి ఆలయంలో హుండీ పగులగొట్టినగదు దొంగిలించిన కేసులో నిందితునికి 8 నెలల జైలు శిక్ష పడినట్లు స్థానిక ఎస్సై షాహిన సోమవారంతెలియజేశారు. ఆలయ కమిటీ, గ్రామస్తులు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినిందుతుని గుర్తించి రిమాండుకు పంపారు. కేసును విచారించిన జడ్జి నిందితునికి సోమవారం 8 నెలలజైలు శిక్ష విదించినట్లు తెలిపారు.

## టిఎస్‌యుటిఎఫ్ నిబద్ధత గల సంఘం



*కొణిజర్ల,జనవరి22,ప్రభాతవార్త:*

టిఎస్‌యుటిఎఫ్ 2024 డైరీ, క్యాలెండర్‌ను స్థానిక కొణిజర్ల మండల తహశీల్దార్ తఫజుల్ హుస్సేన్, ఎస్సై శంకర్‌రావులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిఎస్‌యుటిఎఫ్ నిబద్ధత గల సంఘమని, ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో చొరవ చూపి పరిష్కరించాలని కోరి సంఘం సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిఎస్‌యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ రంజాన్, మండల అధ్యక్షులు షేక్ లాల్‌సయ్యద్, ప్రధాన కార్యదర్శి ప్రసాద్, ట్రెజరర్ ఏ.నాగేశ్వరరావు, కార్యదర్శి సిహెచ్.వీరస్వామి, సీనియర్ కార్యకర్త పి.శాంతయ్యలు పాల్గొన్నారు.




# ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్ స్ఫూర్తితో విప్ప మొక్కలు నాటిన గ్రీన్‌భద్రాద్రి సభ్యులు

*భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :*

అయోధ్యలో రామ్‌లల్లా ప్రాణ ప్రతిష్ట సందర్భంగా శ్రీరామచంద్ర వారికి వృక్షార్చనలో భాగంగా గ్రీన్‌భద్రాద్రి భద్రాచలం సభ్యులు ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్ స్ఫూర్తితో విప్ప మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా పాకాల దుర్గాప్రసాద్ హాజరై మాట్లాడుతూ .. భారతదేశం దశాబ్దాల నాటి నుండి ఎదురుచూస్తున్న అయోధ్యలో రాముల వారి ప్రాణప్రతిష్ట సందర్భంగా గ్రీన్ భద్రాద్రి సభ్యులు శ్రీసీతారామచంద్రస్వామి వారికి వృక్షార్చనలో భాగంగా పట్టణంలో విప్ప మొక్కలు నాటడం జరిగిందని, విప్ప పువ్వును రాములవారికి ఎంతో ఇష్టమైన ప్రసాదంగా భక్తులు భావిస్తారని, అంతేకాకుండా ఆదివాసీలు ఈ విప్ప చెట్టును తమ దేవతగా కొలుస్తారని,



విప్ప చెట్ల నాటడం ద్వారా రాముల వారికి సేవ చేసిన వారిమి అవుతామని భద్రాచలం ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్ కూడా ఈ విప్ప మొక్కలు గురించి విస్తృతంగా ప్రచారం చేయడం శుభసూచికమని కొనియాడారు. గౌరవ అధ్యక్షుడు జీ.ఎస్.శంకర్‌రావు, గ్రీన్ భద్రాద్రి కార్యదర్శి శ్రీరంగం సంపత్, కోశాధికారి విష్ణు మొలకల సుబ్రహ్మణ్యం, గోళ్ల భూపతిరావు, బోనాల నాగ సూర్యనారాయణ, కామిశెట్టి కృష్ణార్జునరావు, అజీమ్, పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమాలపై అవగాహన

## -అవగాహన కల్పించిన ఎంవీఐ తోట తిరుపతి

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*




35వ జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా భద్రాచలం రవాణా శాఖ కార్యాలయం నందు సోమవారం మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ తోట తిరుపతి ఆధ్వర్యంలో వాహనదారులకు, డ్రైవర్లకు రోడ్డు భద్రతా నియమాలపై పాటించాల్సిన నిబంధనల గురించి వివరించారు. మీరు వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటించి ప్రమాదాలను అరికట్టాలని సూచించారు. ఇటీవల కాలంలో అత్యధికంగా ద్విచక్ర వాహనదారులు ఎక్కువగా జరగడం ప్రమాదాలలో మరణాల సంఖ్య అధికంగా ఉండడం జరుగుతుందని, ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ఉషారాణి, టెక్నీషియన్ యాకూబ్‌పాషా, భాస్కర్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కల్పవృక్ష నారసింహుని సేవలో రంపచోడవరం ఎమ్మెల్యే ధనలక్ష్మి

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



భద్రగిరిలో కొలువై ఉన్న కోరిన కోరికలు తీర్చే కల్పవృక్ష నారసింహ స్వామిని దర్శించుకుని ఇక్కడ ముపుడు కడితే కోరిన కోరికలు నెరవేరుతా యనే అనేకమంది భక్తుల విశ్వాసం. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి కల్పవృక్ష నారసింహ సాలగ్రామమూర్తిని దర్శించి ముడుపులు చెల్లించుకున్నారు. ఈమెకు ఆశ్రమ నిర్వాహకుడు డా.కృష్ణచైతన్యస్వామి ఘనస్వాగతం పలికి ప్రత్యేక పూజాకార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. ఇక్కడ ఉన్న కల్పవృక్ష నారసింహ స్వామికి కోరి మొక్కితే ఖచ్చితంగా కోరిక నెరవేరుతుందని, గతంలో కూడా ఇక్కడ జరిగిన ఎన్నో నిదర్శనలు ఉన్నాయని, ఈ సారి మళ్ళీ స్వామి వారి అనుగ్రహంతో తప్పనిసరిగా విజయం వస్తుందనే సంకల్పంతో ఇక్కడికి వచ్చి ముడుపులు చెల్లించుకున్నామని అన్నారు. అనంతరం డా.కృష్ణచైతన్యస్వామి శ్రీకల్పవృక్ష నారసింహ సాలగ్రామ చిత్రపటాన్ని బహూకరించి వేదాశీర్వచనం చేశారు.

# అక్రమంగా రవాణా చేస్తున్న నాటుసారా పట్టివేత

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

అక్రమ నాటుసారాను విక్రయించడానికి ద్విచక్రవాహనంపై వెళ్తున్న ఒక వ్యక్తిని దుమ్ముగూడెం పోలీసులు అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించిన సంఘటన సోమవారం జరిగింది. దుమ్ముగూడెం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హెడ్ కానిస్టేబుల్ క్రిష్ణయ్య తన సిబ్బందితో కలిసి చిన్న బండిరేవు గ్రామ సమీపంలో వాహన తనిఖీలు చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు మోటార్ సైకిల్‌పై వస్తూ పోలీసులను చూసి కంగారు పడుతూ ద్విచక్రవాహనాన్ని వెనక్కి తిప్పి పారిపోతుండగా వారిని వెంబడించి పోలీసులు పట్టుకున్నారు. సున్నానపురం గ్రామానికి చెందిన భూక్య వీరు, భూక్యా శ్రీకాంత్‌లుగా గుర్తించారు. వారి వద్ద నుండి రూ.12,800ల విలువ గల 32 లీటర్ల నాటుసారాను స్వాధీన పరుచుకున్నారు. ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో తక్కువ ధరకు కొని తెలంగాణలో వివిధ గ్రామాల్లో విక్రయాలు జరపడానికి తీసుకెళ్తున్నట్లు నిందితులు తెలిపారు. నాటుసారాను, మోటార్ సైకిల్‌ను అట్టి వ్యక్తులు స్వాధీనపరుచుకుని దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఎస్సై కేశవరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# శ్రీదాసాంజనేయస్వామి ఆలయంలో హనుమాన్ చాలీసా పారాయణం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



అయోధ్యలోని రామమందిరంలో శ్రీబాలరామ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామంలో వెలిసి ఉన్న శ్రీదాసాంజనేయస్వామి వారి దేవాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకుడు ఆరుట్ల రాజగోపాలాచార్యులు ఆధ్వర్యంలో స్వామి వారికి ఉదయం అభిషేకములు, అలంకరణ, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం 10 గంటల నుండి 1 గంట వరకు హనుమాన్ చాలీసా రామరక్షా స్తోత్రం, రామనామ సంకీర్తన భజనలు, అత్యంత వైభవంగా భక్తుల జయ జయ ధ్వానాల నడుమ నిర్వహించారు. ఈ సందర్భంగా అనేకమంది భక్తులు స్వామి వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థానంలు, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ధర్మాచార్య కళాకారుడు నాగేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో శ్రీరామరక్షా స్తోత్రం, హనుమాన్ చాలీసా పారాయణం, గోవింద నామాలు, శ్రీరామతారకమంత్రం, హరే నామ సంకీర్తన, ఆలయంలో 3 గంటల పాటు నిర్వహించిన కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది. ఆలయ పరిసరాలు ఆధ్యాత్మికతను సంతరించుకుంది. లక్ష్మీనగరం గ్రామానికి చెందిన భక్తులు మద్ది అంజిరెడ్డి, నాగమణి దంపతులు, ఇచ్చిన ఆర్థిక సహాయంతో అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు శిరపు వీరరాఘవరెడ్డి, గుడ్ల తాతారావు, శ్రీనివాసరెడ్డి, పిలకా వెంకటరమణారెడ్డి, నరేందర్‌రెడ్డి, కర్రి శంకర్, రమణ, మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సాకేతపురిలో శ్రీరామలల్లా ప్రాణ ప్రతిష్ట వీక్షించేందుకు ఎల్ఈడీ స్క్రీన్‌లు ఏర్పాటు

*సారపాక, ప్రభాతవార్త :*



అయోధ్యలో శ్రీరామ లాల్ల ప్రాణప్రతిష్ట సందర్భంగా బూర్గంపహాడ్ మండలం సాకేతపురి(సారపాక)లోని ఆంజనేయస్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేశారు. ఆలయ ప్రాంగణంలో ఉదయం నుండి ప్రత్యేకమైన అభిషేకాలు, అన్నపూర్ణ శ్రీ రామలింగేశ్వర స్వామికి అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో శాంతి హోమం, శ్రీరామ జయ జయ జయ రామ 108 సార్లు, హనుమాన్ చాలీసా మూడుసార్లు జపించడం జరిగింది. 1992 అయోధ్యలో నిర్వహించిన కరసేవకు వెళ్ళిన శ్రీషాహమీర్ శ్రీనివాస్, పెద్ద రంగారావును చిరు సత్కారం చేశారు. 12 గంటల నుండి 1 గంట లవరకు అయోధ్యలో నిర్వహించే బాలరాముని ప్రాణ ప్రతిష్టక ఆర్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసాదం లైవ్ ద్వారా డిజిటల్ స్క్రీన్‌లో సుమారు 2వేల మంది భక్తులు వీక్షించేలా ఏర్పాట్లు చేశారు. అనంతరం అయోధ్య స్పర్శ అక్షింతలతో పురోహితుడు సాయికిరణ్‌శర్మ, పప్పు శర్మ భక్తులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పి.నాగభూషణశాస్త్రీ, ఎం.వి.సుబ్రహ్మణ్యం, రాజశేఖర్, సాయికిరణ్‌శర్మ, ఒరుగంటి సురేష్‌కుమార్, జై.గోవర్ధన్, పిచ్చయ్య నాయుడు, జలగం చంద్రశేఖర్, వై.కామేశ్వరరావు, బీఎంఎస్ వెంకటేశ్వరరావు (వై.వి) సతీష్, సత్తిబాబు, సురేష్, రాంప్రసాద్, నరేష్, గోపి కిషోర్, కమల్‌సాహూ, కమలాకర్, పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపునకు కృషి చేయాలి

## -మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

రానున్న పార్లమెంట్, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు కార్యకర్తలు కృషి చేయాలని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, డీసీసీ అధ్యక్షుడు పొదెం వీరయ్య కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. దుమ్ముగూడెం మండలం ములకపాడు గ్రామంలోని ఆ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా పొదెం వీరయ్య పాల్గొని మాట్లాడుతూ .. గ్రామస్థాయి కమిటీలను పూర్తి చేయాలని, గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. గత 35 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ



నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి పార్టీని వీడకుండా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న పొదెం వీరయ్యకు పార్టీ అధిష్టానం గుర్తించి ఎమ్మెల్సీ పదవి ఇచ్చి క్యాబినెట్ హోదా కల్పించాలని దుమ్ముగూడెం మండల కమిటీ ఈ సందర్భంగా తీర్మానించింది. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు లంకా శ్రీనివాసరావు, శిరపు అప్పలరెడ్డి, జువ్వాల వేమనరెడ్డి, పిలకా వెంకటరమణారెడ్డి, దర్శి సాంబశివరావు, అప్పిరెడ్డి, అన్నె నారాయణమూర్తి, రాజారెడ్డి, కనుబుద్ది దేవా, లంక శివ, తెల్లం హరికృష్ణ, తోటమళ్ళ సంగీత రావు, వేముల వెంకటేశ్వరరావు, పూజారి సూర్యచంద్రరావు, కుంజా శ్రీనివాస్, తోటమళ్ళ సుధాకర్, బత్తుల శోభన్, వీరమాచనేని వినీల్, సర్పంచులు తెల్లం వరలక్ష్మి, వర్సా చిన్నారావు, శివరామకృష్ణ, కొర్సా అశ్విని, ఎంపీటీసీ తెల్లం భీమరాజు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## సిపిఐ సభ్యత్వ నమోదు ప్రారంభం

*బోనకల్, జనవరి 22, ప్రభాతవార్త*

మండల కేంద్రంలో సిపిఐ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు సోమవారం ప్రారంభించారు. తెలంగాణ సాయుధ పోరాట యోధులు తమ్మారపు భద్రయ్య కుమారుడు, సీనియర్ పాత్రికేయులు, సిపిఐ మండల నాయకులు తమ్మారపు వెంకటేశ్వర్లు 44వ సభ్యత్వాన్ని వారి సతీమణి తమ్మారపు దుర్గకు అందజేశారు. 35వ సభ్యత్వాన్ని తెలంగాణ రైతాంగ పోరాట యోధులు, మేజర్ పంచాయతీ ముష్టికుంట గ్రామానికి చెందిన బోళ్ల లక్ష్మయ్య కుమారుడు, సిపిఐ సీనియర్ నాయకులు బోళ్ల ప్రసాదరావు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆకెన పవన్ చేతులు మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ తామ్రపత్ర గ్రహీత, తెలంగాణ సాయుధ పోరాట దళ కమాండర్ రావెళ్ల జానకి రామయ్య, సాయుధ పోరాట యోధులు ఆకెన వెంకట్రాములు, పిల్లలమర్రి లక్ష్మి నారాయణ, బొడ్డుపల్లి వెంకయ్య, బుంగ వీరయ్య, తూము ప్రకాశరావు, వంగా బసవయ్య, మరీదు నర్సింహారావు, యంగల రాములు, పైడిపల్లి జోగయ్య,



కొంగర అప్పయ్య, పారుపల్లి చిన్నపుల్లయ్య, నల్లమల్ల సత్యం, తమ్మారపు గోవిందు, చిట్లూరి వీరయ్య, తన్నీరు సీతయ్య, తాళ్లూరి భద్రయ్య పారుపల్లి వెంకట రామయ్య, అనేకమంది యోధులు ఉద్యమించిన నేల బోనకల్ అని వారి ఆశయాలను సాధించేందుకు యువత కమ్యూనిస్టు పార్టీలో చేరాలని పిలుపునిచ్చారు.

## అరిటాకుపై శ్రీరాముడి చిత్రం గీసిన టీచర్




*సత్తుపల్లి, జనవరి 22, ప్రభాతవార్త:*

భారతీయుల చిరకాల కోరిక అయోధ్యలో బాలరాముడి ప్రాణ ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా సత్తుపల్లి పట్టణానికి చెందిన చిత్రలేఖనం టీచర్ ఓలేటి వీనస్ అరిటాకుపై శ్రీరాముడు, హనుమంతుడు, గరుడ్మంతుడు, సూర్యభగవానుడి చిత్రాలను గీసి శ్రీరాముడిపై తనకున్నటువంటి భక్తి చాటుకున్నారు. ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న వీనస్ చిత్ర లేఖనంలో అద్భుతంగా వివిధ రకాల బొమ్మలను గీయడంతో పాటు తన కళానైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్నారు. సోమవారం అయోధ్యనగరంలో జరిగే బాలరాముడిని విగ్రహ ప్రతిష్టా మహోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీరాముడు, హన్మంతుడు బొమ్మలను అరిటాకుపై గీసి పలువురి అభినందనలు అందుకున్నారు.

## మతం పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెడుతన్న బీజేపీ : సిపిఐ



*సత్తుపల్లి, జనవరి 22, ప్రభాతవార్త:*

ప్రజా స్వామ్యానికి, లౌకిక వాదానికి తూట్లు పొడుస్తూ దేశ ప్రజల మధ్య మతం పేరుతో చిచ్చు పెడుతూ దేశాన్ని విచ్ఛిన్నం చేసేందుకు ప్రయత్నిస్తున్న బీజేపి ప్రభుత్వాన్ని గద్దె దించడమే లక్ష్యంగా సీపిఐ పార్టీ పని చేస్తుందని, అందుకు సిపిఐ శ్రేణులు సన్నద్ధం కావాలని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ పిలుపునిచ్చారు సిపిఐ పార్టీ సభ్యత్వ నమోదు కార్యమ్రంలో వేంసూరు మండలం, కందుకూరు గ్రామంలో సోమవారం దండు ఆదినారాయణ పలువురిని పార్టీలో చేర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం భారతరాజ్యాంగాన్ని విస్మరించి పరిపాలన సాగిస్తూ ప్రజా స్వామ్యాన్ని అపహ్యాసం చేసే పద్దతిలో పని చేస్తుందని ఆయన అన్నారు. మణిపూర్‌లో దాడులు, అదే విధంగా మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, దేశంలో మతం పేరుతో రాజకీయాలు చేస్తూ దేశాన్ని విచ్ఛిన్నం చేస్తుందని దండు విమర్శించారు ఈ కార్యక్రమంలో సిపిఐ కౌన్సిల్ సభ్యులు ఇమ్మడిశెట్టి రామలక్ష్మి, సీపిఐ గ్రామశాఖ నాయకులు కోటమర్తి రాములు, ఆ పార్టీ నాయకులు రావి నారాయణరావు, వెంకటేశ్వరరావు, సూరిబాబు, పుష్ప, రవి మరియమ్మ, అంజమ్మ, వెంకటమ్మ, భద్రమ్మ, జానకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య రామ మందిరంలో శ్రీరాముడి విగ్రహం ప్రాణ ప్రతిష్ట గర్వకారణం



*కామేపల్లి, జనవరి 22 ప్రభాతవార్త:*

అయోధ్యలో నిర్మితమైన భవ్య రామ మందిరంలో శ్రీరాముడి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ప్రధాన మంత్రి నరేంద్రమోడీ

చేతుల మీదుగా జరుపుకోవడం గర్వకారణమని తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక శాఖ కార్యదర్శి బట్టు నాగేశ్వరరావు సోమవారం తెలిపారు.ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం మెగా స్క్రీన్ ద్వారా వీక్షించే సదుపాయం నిజాం కాలేజ్ గ్రౌండ్‌లో కల్పించిన రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్ ఆధ్వర్యంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, గవర్నర్ తమిళసై, మాజీ మంత్రి ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జాతీయ అధ్యక్షులు అమర్‌సింగ్ తిలావత్, మాజీ పార్లమెంట్ సభ్యులు చాడ సురేష్‌రెడ్డి, వివిధ ప్రముఖులతోని భారత బంధువులు, హిందూ బంధువులతోని శ్రీరాముని విగ్రహ ఆవిష్కరణ చూసి ధన్యులమయ్యామని తెలిపారు.వీది వీధులలో వాడవాడలలో ఎక్కడ చూసినా శ్రీరామ నామం మారు మ్రోగిందన్నారు.అంతట శ్రీరామనామ మయమైందని ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆల్ ఇండియా బంజరా సేవా సంఘం తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక శాఖ కార్యదర్శి భట్టు నాగేశ్వరరావు పేర్కొన్నారు.శ్రీరాముని విగ్రహావిష్కరణను వేల సంఖ్యలో వివిధ ప్రముఖులతో కలిసి చూసే భాగ్యం కలిగినందుకు ధన్యుడను అన్నారు.దశాబ్దాల కాలం నుండి ఉన్న సమస్యను అధిగమించిన ఘనత భారత ప్రదాని నరేంద్రమోడీకి దక్కిందన్నారు.ఒక అవతార పురుషుడుగా జన్మ ఎత్తి భారతదేశంపై కాలు మోపి చరిత్ర సృష్టించి గొప్ప మహోన్నతమైన మహర్షి అయ్యారని చెప్పక తప్పదన్నారు.

## రామనామస్మరణతో మారుమోగిన కురవి


*కురవి,జనవరి22,ప్రభాతవార్త*

భారతదేశ ప్రజలు 500సంవత్సరాల నుండి ఎదురుచూస్తున్న అయోధ్యలో రామమందిర నిర్మాణం సోమవారం ఎట్టకేలకు పూర్తి అయింది. అందులో భాగంగా అయోధ్యలో బాలరాముడి ప్రాణప్రతిష్ట చేసిన సందర్భంగా కురవి మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో రామభక్తులు జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ బైక్‌ర్యాలీలు నిర్వహించడంతో కురవి రామనామస్మరణతో మారమోగింది. ప్రతి ఇంటి ముందు రంగుల హరివిల్లులతో ముగ్గులు వేసి, ఇంటి గుమ్మాలకు మామిడితోరణాలు కట్టుకున్నారు. వివిధ ఆలయాల్లో పండితులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం 7గంటలకు రామాలయం వద్ద అన్నదానం చేశారు. రామాలయ నిర్మాణంలో భాగంగా పూర్తి సహాయ సహకారాలు అందించిన ఓం ఫంక్షన్ హాల్ అధినేత చకిరాల భద్రయ్యగుప్తను శాలువాతో సత్కరించారు.

## అక్రమ వసూళ్లకు పాల్పడ్డవారిపై చర్యలు తీసుకోవాలి

*మరిపెడ,జనవరి22,ప్రభాతవార్త*

డబుల్‌బెడ్‌రూం ఇండ్ల పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడ్డ నాయకులపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు కొండం దశరధ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం మండలకేంద్రంలోని తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు సైదులుకు డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని కాంగ్రెస్ నాయకులతో కలసి అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మండలంలోని ఎల్లంపేట గ్రామంలో 20డబుల్‌బెడ్‌రూం ఇల్లు పూర్తి కాకముందే బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ తాళ్లపల్లి శ్రీనివాస్ ఒక్కొక్క ఇంటికి రూ.85వేల చొప్పున వసూలు చేశారని ఆరోపించారు.




## ఆలయాల్లో ప్రత్యేక పూజలు





*దమ్మపేట ఏజెన్సీ, జనవరి 22, ప్రభాతవార్త:*

అయోధ్యలో నూతనంగా నిర్మించిన శ్రీరామ మందిరంలో బాలరాముడి ప్రాణ ప్రతిష్ట సందర్భంగా మండలంలోని

అన్ని ఆలయాల్లో గ్రామస్థులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలోని సంతాన వేణుగోపాలస్వామి, సాయిబాబా మందిరంలో , మర్రి భక్త రామాంజనేయదేవాలయంలో, అయ్యప్ప స్వామి దేవాలయంలో, అర్బన్ కాలనీలో గల రామాయంలో ఉదయం నుండి స్వామివారికి అభిషేకాలు, పుష్పార్చనలు నిర్వహించారు.

బాలరాముడి ప్రాణ ప్రతిష్ట అనంతరం భక్తులకు తీర్ధప్రసాదాలను అందజేశారు. అనంతరం మధ్యాహ్నం 3. గంటల నుండి సంతాన వేణుగోపాల స్వామి ఆలయం నుండి ట్రాక్టర్‌పై శోబాయాత్రగా శ్రీరామ నామం జపిస్తూ ఊరేగింపుగా ప్రతి వీధిలో రామయ్య దర్శనమిచ్చారు. జై శ్రీరామ్ .. జై శ్రీరామ్ అనే నినాదంతో ప్రతి వీధి పులకరించింది. గ్రామంలోని వ్యాపారస్థులందరూ స్వామి వారి ఊరేగింపులో పాల్గొని బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని మహిళా భక్తులు విరివిగా పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు.

## గ్రామ సభ 25వ తేది వాయిదా





*దమ్మపేట ఏజెన్సీ, జనవరి 22, ప్రభాతవార్త:*

దమ్మపేట గ్రామ పంచాయతీలో సోమవారం ఉదయం 10 . గంటలకు సోమవారం గ్రామ నిర్వహరించడం జరిగింది. ఈ గ్రామ సభలో గ్రామస్థులు సర్పంచ్, ఉప సర్పంచ్ హాజరు కాకపోవడంతో గ్రామ సభ ఎలా నిర్వహిస్తారని కొందరు సెక్రటరీని ప్రశ్నించడంతో ఈనెల 25వ తేదీకి వాయిదా వేసినట్లు సెక్రటరీ తెలిపారు. గ్రామ సభ పంచాయతీ సె క్రటరీ ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించగా, ఆయన గ్రామంలోని అభివృద్ధిని, నిధుల ఖర్చును చదివి వినిపించారు.గ్రామ సభలో పాల్గొన్న ప్రజలు, సిపిఐ జిల్లా కార్యదర్శి యార్లగడ్డ భాస్కర్‌రావు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఎండి. వలిపాషా, గట్టిపాటి సత్యంలు సర్పంచ్, ఉప సర్పంచ్‌లు గ్రామ సభలు ఎలా నిర్వహిస్తారని నిలదీశారు. దమ్మపేట గ్రామ పంచాయతీలో అవినీతి చోటు చేసుకున్నందున గ్రామసభలో ప్రజల సమక్షంలో నిధుల దుర్వినియోగం పై చర్చ జరపాలని వారు పట్టు పట్టారు .దీనికి మద్దతుగా ప్రజలు తోడువడంతో పంచాయతీ సెక్రటరీ చేసేది ఏమీ లేక చరవాణి ద్వారా సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు సమాచారం ఇచ్చే ప్రయత్నం చేశానని, వారు అందుబాటులోకి రాలేదన్నారు. దీనిపై పై అధికారులతో మాట్లాడి 25న నిర్వహించే గ్రామ సభకు సర్పంచ్, ఉప సర్పంచ్‌లు హాజరయ్యే విధంగా చూస్తానని తెలిపారు. హాజరు కాని పక్షంలో పంచాయతీ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## చెకుముకి టాలెంట్ టెస్ట్

*కురవి,జనవరి22,ప్రభాతవార్త*

జనవిజ్ఞాన వేధిక వారు ప్రతి సంవత్సరం పాఠశాల విద్యార్థులకు నిర్వహించే సైన్స్ సంబరాలలో భాగంగా చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ పాఠశాల స్థాయిలో సోమవారం కురవి జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో 8,9,10 తరగతులకు నిర్వహించారు.




# రామనామస్మరణతో మారుమోగిన గ్రామాలు

- దేవాలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు
- వాడవాడలా పెద్ద ఎత్తున అన్నప్రసాద వితరణలు

జూలూరుపాడు, జనవరి 22 - ప్రభాతవార్త:

అయోధ్యలో భవ్య మందిర నిర్మాణం, బాలరాముని విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని సోమవారం మండలంలోని గ్రామగ్రామాన రామనామ స్మరణలు మిన్నంటాయి. ఈ సందర్భంగా దేవాలయాల్లో జైశ్రీరామ్ జైశ్రీరామ్ అంటూ ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాల్లో సైతం ఇళ్లపై రామజెండాలు కట్టి భక్తిని చాటుకున్నారు. అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను గత వారం రోజులుగా పూజా మందిరాల్లో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం భక్తులు తలపై చల్లుఎకున్నారు. ఎక్కడ చూసినా పండుగ వాతావరణం సంతరించుకుంది. ఎన్నడూ లేని



విధంగా ప్రజలు భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. జూలూరుపాడు, వెంగన్నపాలెం, పడమటి నర్సాపురం, సూరారం, గుండెపుడి, కాకర్ల, కరివారిగూడెం, కొమ్ముగూడెం, బేతాళపాడు, పాపకొల్లు, అనంతారం తదితర గ్రామాల్లో భక్తులు పెద్ద ఎత్తున పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం అన్నప్రసాద వితరణ చేశారు. పడమటి నర్సాపురం సీతారామచంద్రస్వామి దేవాలయంలో జరిగిన పూజా కార్యక్రమాల్లో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమాల్లో సొసైటీ చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి, సీఐ శ్రీనివాస్, ఆళ్ల శ్రీనివాసరావు, గోపాలరెడ్డి, నాగ బిక్షపతి, కంకణాల మధుసూధన్‌రావు, లేళ్ల అప్పిరెడ్డి, మాలోత్ నగేష్, బదావత్ హరీష్, తెల్లబోయిన నరసింహారావులు పాల్గొన్నారు. ఎస్సై పురుషోత్తం బందోబస్తు పర్యవేక్షించారు.

## మామిళ్లగూడెంలో ఘనంగా బొడ్రాయి ప్రతిష్ట

-పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జారె

ములకలపల్లి, జనవరి 22 ప్రభాతవార్త :



ములకలపల్లి మండలం మామిళ్లగూడెం గ్రామంలో బొడ్రాయి ప్రతిష్టా మహోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. ఈ బొడ్రాయి ప్రతిష్టకు అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిటీ నిర్వాహకులు ఎమ్మెల్యే జారెకు ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే జారె బొడ్రాయికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని గ్రామదేవతలను వేడుకున్నారు. అనంతరం ములకలపల్లి, మాదారం వివిద గ్రామాల్లో ఆయన విస్తృతంగా పర్యాటించారు. బాలరాముడి ప్రతిష్ట సందర్బంగా మాధారం గ్రామంలో అన్నదాన కార్యక్రమాని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బత్తుల అంజితో పాటు సర్పంచ్, మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులు, కమిటీ నిర్వాహకులు, మాదారం యుత్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రామాలయంలో వెయ్యి దీపోత్సవం

చుంచుపల్లి, జనవరి 22 - ప్రభాతవార్త:



అయోధ్యలో శ్రీరాముడి ప్రాణప్రతిష్ట సందర్భంగా గౌతంపూర్‌లోని రామాలయంలో వెయ్యి దీపోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు, భక్తులకు, సకల సౌత్యాలు సమకూర్చారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు రవీందర్, గోపు కుమారస్వామి, వెంకటరమణ, కాసర్ల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల స్థాయి చెకుముకి పరీక్ష

జూలూరుపాడు, జనవరి 22 - ప్రభాతవార్త:

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం పాఠశాల స్థాయి జన విజ్ఞాన వేదిక చెకుముకి టాలెంట్ టెస్టు నిర్వహించారు. ఉన్నత పాఠశాల నుంచి సుమారు 70 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఇంగ్లీష్ మీడియం ప్రథమ, ద్వితీయ, తృతీయ, తెలుగు మీడియం ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థాయిలో వచ్చిన వారిని ఈ నెల 27వ తేదీన మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్టు ఎంపిక చేయడం జరుగుతుందని హెచ్ఎం లక్ష్మీనర్సయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో రామిశెట్టి ఎనివాసరావు, ఉమామహేశ్వరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## తప్పిపోయిన విద్యార్థిని తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు

కొత్తగూడెం క్రైం, జనవరి 22 - ప్రభాతవార్త:



ఈ నెల 19వ తేదీన పాతకొత్తగూడెంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతిచదువుతున్న అశ్వాపురం మండలం చింతిర్యాల గ్రామానికి చెందిన రిమాలి ఉషోదయ అక్షయ్‌కుమార్ పాఠశాల నుంచి ఎటో వెళ్లిపోయాడు. దీంతో తల్లిదండ్రులు హాస్టల్‌లో, పాఠశాలలో విచారించి వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అప్పటి నుంచి సీఐ కరుణాకర్ ఆధ్వర్యంలో పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. సోమవారం ఖమ్మం బస్టాండ్‌లో ఉన్నట్లు సమాచారం అందడంతో పోలీసులు అక్కడికి వెళ్లి సదరు విద్యార్థిని పట్టుకొచ్చారు. తల్లిదండ్రులకు సమాచారం అందించి అప్పగించారు.

## న్యాయవాదుల క్రికెట్ పోటీల్లో జుడీషియల్ టీం గెలుపు

కొత్తగూడెం లీగల్, జనవరి 22 - ప్రభాతవార్త:

గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రుద్రంపూర్‌లో జరిగిన క్రికెట్ పోటీల్లో జుడీషియల్ టీమ్ ఏ, న్యాయవాదుల టీం సీ పై విజయం సాధించింది. తొలుత టాస్ గెలిచిన జుడీషియల్ టీమ్ ఏ ఫీల్డింగ్ ఎంచుకోగా బ్యాటింగ్ చేసిన న్యాయవాదుల టీం సీ నిర్ణీత పది ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 49 పరుగులు సాధించింది. తదుపరి బ్యాటింగ్ చేసిన జుడీషియల్ టీమ్ ఏ ఆరు వికెట్లు నష్టపోయి 8 ఓవర్లలోనే లక్ష్యం చేదించింది. విజేత కూటమికి జిల్లా జడ్జి పాటిల్ వసంత్ కెప్టెన్‌గా వ్యవహరించారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి రామారావు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. వారిని జిల్లాజడ్జి అభినందించారు.

## పాల్వంచ పట్టణ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన సీఐ

పాల్వంచ క్రైం, జనవరి 22 - ప్రభాతవార్త:



పాల్వంచ పట్టణ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు సోమవారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్‌లోని అన్ని రూములను కలియ తిరిగి పోలీస్ స్టేషన్‌లో ఉన్న సర్కిల్ కార్యాలయాన్ని పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎస్సై బాణాల రాముకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట ఈ తనిఖీల్లో సీఐ నాగరాజు, ఎస్సైలు రాము, రాఘువ, ట్రాఫిక్ ఎస్సై చంద్రశేఖర్‌లు ఉన్నారు.

## జిల్లా న్యాయశాఖ ఉద్యోగుల డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ

కొత్తగూడెం లీగల్, జనవరి 22 - ప్రభాతవార్త:



జిల్లా న్యాయశాఖ ఉద్యోగుల డైరీ, క్యాలెండర్‌ను జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయశాఖ ఉద్యోగుల అధ్యక్షుడు రామిశెట్టి రమేష్, ఖమ్మం జిల్లా న్యాయశాఖ అధ్యక్షుడు శ్రీనివాసరాజు, మల్లికార్జున్‌రావు, రమేష్, దీకొండ రవికుమార్, రామకృష్ణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నా హయాంలోనే టూరిజం హోటల్ మంజూరు లభించింది

- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

లక్ష్మీదేవిపల్లి, జనవరి 22 - ప్రభాతవార్త:



కొత్తగూడెం కేంద్రంలో టూరిజం హోటల్ నిర్మించాలన్నది నా స్వప్నమని, నా ఆలోచనలో నుంచి పురుడు పోసుకున్న టూరిజం హోటల్ త్వరలో ప్రారంభించి జిల్లా ప్రజలకు అంకితం చేస్తానని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. పట్టణానికి సమీపంలోని లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని ఇల్లెందు క్రాస్‌రోడ్‌లో అసంపూర్తిగా ఉన్న ప్రభుత్వ టూరిజం హోటల్‌ను సోమవారం అధికారులతో కలిసి సందర్శించారు. కట్టడాలను పరిశీలించారు. కూనంనేని మాట్లాడుతూ... 2014లో తాను ఎమ్మెల్యేగా ఉన్న హయాంలో అప్పటి రాష్ట్ర టూరిజం శాఖా మంత్రికి చిరంజీవికి పలుమార్లు లేఖలు రాసి మంజూరు చేయించడం జరిగింది. అనంతరం పనులు ప్రారంభమైనప్పటికీ మాజీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం వల్ల పూర్తిస్థాయిలో నిర్మాణాలు జరగలేదన్నారు. పదేళ్ల నిర్లక్ష్యానికి టూరిజం హోటల్ గురైందని అన్నారు. పనులు పూర్తి చేసేందుకు మరో రూ.3.50 కోట్లు మంజూరయ్యాయని అన్నారు. త్వరలో పనులు పూర్తి చేసి ప్రజలకు అంకితం చేస్తామని స్పష్టం చేశారు. ఆయన వెంట తహసీల్దార్ ప్రసాద్, ఎంపీడీవో రమేష్, ఎంపీవో శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ రఘు, సీఐ పెద్దన్నకుమార్, ఎస్సై సంతోష్‌లు పాల్గొన్నారు.

# రామనామంతో మారుమోగిన మండల కేంద్రం

**-ఇళ్లముందు రంగవల్లి వేసిన మహిళలు**

**-రామాలయాల్లో ప్రత్యేక పూజలు చేసిన భక్తులు**

**-పలు గ్రామాల్లో అన్నదాన కార్యక్రమాలు**



*చంద్రుగొండ, జనవరి 22 - ప్రభాతవార్త:*

కొన్ని వందల సంవత్సరాల నాటి కల నెరవేరి రామ భక్తుల పూజలు అందుకునేందుకు అయోధ్యలో సోమవారం రామ మందిరంలో కొలువుదీరిన రాముడికి రామ భక్తులు జైశ్రీరాం అంటూ మండలంలోని డీజేలు మేళతాళాలతో మారుమోగిపోయింది. ప్రధాని మోడీ ఆదేశాల సారంశం అయోధ్యలో రాముడు ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా మహిళలందరూ ఇళ్ల ముందు సంక్రాంతి ముగ్గులు రంగవల్లులతో పాటు భక్తిశ్రద్ధలతో రాముడికి పూజా కార్యక్రమాలు చేపట్టాలని ముందుగానే తెలిపిన విధంగానే మండలంలో సోమవారం ఉదయాన్నే మహిళలందరూ తమ ఇండ్లముందు సంక్రాంతి పండుగ ధీటుగా రంగోలి వేసి శ్రీరామ అంటూ ముగ్గులు వేసి రామభక్తిని చాటుకున్నారు. మామిడి తోరణాలు కట్టుకున్నారు. ఆలయాలను చేరుకొని పూజలు చేశారు. ఇంటి ముందు కాషాయ జెండాలను కట్టారు. ఆలయాల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన టీవీల ద్వారా అయోధ్య రామ మందిరం ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని వీక్షించారు. చంద్రుగొండలో కాంపాటి రవీంద్రప్రసాద్ కాంప్లెక్స్‌లో ఆర్య వైశ్యులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్ర ˇమాన్ని స్థానిక ఎస్సై మాచినేని రవి ప్రారంభించారు. గానుగపాడు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయాన్ని ఆలయ కమిటీ సభ్యులతో పాటు యూత్ ఆధ్వర్యంలో ప్రారంభించి పూజలు చేశారు.

## అమ్మ ఆశీస్సులు అందరికీ కావాలి: కొత్వాల

*పాల్వంచ, జనవరి 22 - ప్రభాతవార్త:*



పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీనివాస బంజారా కాలనీలోఉన్న ముత్యాలమ్మ దేవాలయంలో సోమవారం డీసీఎంఎస్ వైస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు కొత్వాల శ్రీనివాసరావు పూజలు చేరశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... అమ్మవారి ఆశీసునసలు అందరికీ ఉండాలని, పాల్వంచ ప్రాంతాలు అభివృద్ధి కావాలని ప్రార్థించారు. అనంతరం పాల్వంచ పెద్దమ్మతల్లి దేవాలయానికి చెందిన రెండు ఫంక్షన్ హాల్‌లు, జై జగదాంబ ఫంక్షన్ హాళ్లకు చెందిన క్యాలెండర్‌లను కొత్వాల ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, కందుకూరి రాము, పులి సత్యనారాయణ, గంధం నర్సింహారావు, దారా చిరంజీవి, అజ్మీరా రమేష్,ఆలకుంట శోభన్‌లు పాల్గొన్నారు.

## ఆర్టిస్ట్ అసోసియేసన్ పాల్వంచ అధ్యక్షుడిగా కాపర్తి రాంబాబు

*పాల్వంచ అర్బన్, జనవరి 22*



ఆర్టిస్ట్ అసోసియేషన్ పాల్వంచ అధ్యక్షుడిగా కాపర్తి రాంబాబును ఎన్నుకున్నారు. సోమవారం ఆర్టిస్ట్సు అసోసియేషన్ ఎన్నికలు జరిగాయి. అధ్యక్షుడితో పాటు ఉపాధ్యక్షుడిగా బానోత్ శివ, ప్రధాన కార్యదర్శిగా కటికోజ్వల చిరంజీవిలను ఎన్నుకున్నారు.

## గౌతంపూర్‌లో అన్నదానం

*చుంచుపల్లి, జనవరి 22 - ప్రభాతవార్త:*



అయోధ్యలో రాముని ప్రతిష్ట సందర్భం గా గౌతంపూర్‌లోని సాయి బాబా ఆలయంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. భక్తుల కోసం కమిటీ సభ్యులు తమ సొంత ఖర్చులతో ఘనంగా ప్రతివారం అన్నదానంన నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ అద్యక్షుడు పూదరి శంకర్, బాదే రమేష్‌లు పాల్గొన్నారు.

## పూలే, అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేద్దాం

*పాల్వంచ రూరల్, జనవరి 22 - ప్రభాతవార్త:*

యువత పూలే, అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని బహుజన ఐక్యవేదిక కన్వీనర్ బరగడి దేవదానం అన్నారు. పాల్వంచ ఐక్యవేదిక కార్యాలయంలో అధ్యక్షుడు శ్రీపాద సత్యనారాయణ అద్యక్షతన జరిగిన సమావేశంలో మండలంలోని నాగారం, రేపల్లెవాడలో ఏర్పాటు చేయబోయే అంబేద్కర్ విగ్రహ నిర్మాణ సభ్యులతో జరిగిన సమావేశంలో మాట్లాడారు. బహుజనులకు జరిగిన అన్యాయాలను రూపుమాపేందుకు ఎదిరించి పోరాడిన పూలే అంబేద్కర్ ఆశయాలను గ్రామగ్రామన ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగా నాగారం గ్రామంలో అంబేద్కర్ నూతన విగ్రహం నిర్మించేందుకు సమావేశం నిర్ణయం తీసుకుంది. ఈ సమావేశంలో శనగ రాంచందర్‌రావు, రాయల భాస్కర్‌లు పాల్గొన్నారు.

## నిజాలను నిర్భయంగా రాస్తున్న ఏకైక పత్రిక 'వార్తా'

**- పోటీ ప్రపంచంలో వార్త పత్రికకు తిరుగులేదు**

**- నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్**

*పాల్వంచ, జనవరి 22 - ప్రభాతవార్త:*



నిజాలను వెలికితీసి నిర్భయంగా బహిర్గతం చేస్తూ ప్రజలకు, ప్రభుత్వానికి వారధిలా 'వార్తా' తెలుగు దినపత్రిక పనిచేస్తుందని పాల్వంచ మున్సిపల్ కమిషనర్ స్వామి, పాల్వంచ తహసీల్దార్ నాగరాజులు అన్నారు. 2024 నూతన సంవత్సరం సందర్భంగా వార్తా దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను సోమవారం వారి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో వార్తా పత్రికకు తిరుగులేదని అన్నారు. వార్తా పత్రికలో వస్తున్న కథనాలు బాగున్నాయని, సామాన్య ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తెస్తూ వాటి పరిష్కారానికి తనవంతు సహకారం అందిస్తోందని అన్నారు. ఈ సందర్భంగా వార్తా పత్రిక యాజమాన్యానికి, విలేఖరులకు వారు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. డీటీ తిరుమల, వార్తా జిల్లా స్టాఫ్ రిపోర్టర్ శంకర్, రఘు, సయ్యద్ వలీ, దేవంత్ నారాయణలు పాల్గొన్నారు.






## జయమ్మకాలనీలో అన్నదానం

*పాల్వంచ, జనవరి 22 - ప్రభాతవార్త:*



యావత్ భారతదేశం ఎదురుచూస్తున్న అయోధ్యలో శ్రీబాలరాముని విగ్రహ ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా పాల్వంచ పట్టణంలోని జయమ్మకాలనీలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని బీఆర్ఎస్ నాయకుడు ఎడవల్లి కృష్ణ ప్రారంభించారు. రామ మందిరం నిర్మాణాన్ని భారత సంస్కృతి సాధించిన విజయం అని, మన సాంస్కృతిక, ఆధ్యాత్మిక వారసత్వంలోని అత్యుత్తమ విలువలకు ఆ శ్రీరాముడు నిదర్శనమని, సుపరిపాలన అంటే ఇప్పటికీ రామరాజ్యమే గుర్తొస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇస్లావత్ రాజు, దాసరి నాగేశ్వరరావు, జవహర్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## రామచంద్రుని మహాప్రసాదం వితరణ

*చుంచుపల్లి, జనవరి 22 - ప్రభాతవార్త:*



అయోధ్యలో శ్రీ బాలసీతారామచంద్రస్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని పురస్కరించుకొని చుంచుపల్లి మండలం బాబూక్యాంప్‌లో ఉన్న శ్రీవాసవీ సూపర్‌మార్కెట్‌లో శ్రీబాలా రామచంద్రుని మహాప్రసాదం వితరణం చేశారు. అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి ప్రసాదం స్వీకరించారు. మండల ఆర్యవైశ్యులు బొడ్ల నాగేశ్వరరావు, కొండ వెంకటేశ్వర్లు, వారణాసి సురేష్, తేరాల వీరభద్రం, నాగుబండి రాంబాబు, దాచేపల్లి పిచ్చయ్య, తమ్మిశెట్టి రమేష్, దాచేపల్లి సునీల్, అశోక్, హరికృష్ణ, ఆంజనేయులు, దొడ్డ అవినాష్ గుప్తా, మహేస్‌లు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో నోడల్ అధికారిగా బ్యాంకు మేనేజర్ జగన్

*చుంచుపల్లి, జనవరి 22 - ప్రభాతవార్త:*

మండలంలోని చుంచుపల్లి తండా పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన వికసిత్ భారత్ సంకల్పయాత్రలో భాగంగా నోడల్ అధికారిగా విద్యానగర్‌కాలనీ ఎస్‌బీఐ మేనేజర్ జగన్ పాల్గొని ప్రధాని మోడీ పది సంవత్సరాలుగా చేసిన అభివృద్ధిని గురించి గ్రామ ప్రజలకు వివరిస్తూ జగన్ కార్యక్రమంలో మాట్లాడారు. ఇప్పటి వరకు దేశంలో అనేక మంది ప్రజలు నీటి సమస్యలతో బాధపడుతుంటే వారికి నీటి ఇబ్బందులు లేకుండా దేశంలో ఇప్పటి వరకు 13.5 కోట్లకు పైగా కుళాయిలు ఏర్పాటు చేశారని, రైతులకు ప్రతీ ఏడాది రూ.6.11 వేల కోట్లకు పైగా అందిస్తున్నారన్నారు. పక్కా ఇళ్లు లేని పేదలకు ఇప్పటి వరకు 4 కోట్లకు పైగా పక్కా ఇళ్ల నిర్మాణం అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధనలక్ష్మి, ఎంపీటీసీ రాంబాబు, పంచాయతీ సెక్రటరీ సత్యనారాయణ, రవి, నాయకులు పాల్గొన్నారు.



# మాజీ కార్మికులను గోస పెట్టొద్దు






**- హెడ్డాఫీస్ ఎదుట రిటైర్డ్ కార్మికుల ధర్నా**

**కొత్తగూడెం, జనవరి 22 - ప్రభాతవార్త:**

సుధీర్ఘకాలం పాటు సింగరేణి సంస్థకు సేవలందించిన మాజీ కార్మికలను యాజమాన్యం గోసపెట్టొదని, వారి సేవలను గుర్తింపుగా సంస్థ ద్వారా సేవలు అందించాలని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కోరారు. మాజీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ హెడ్డాఫీస్ ఎదుట మాజీ కార్మికులు చేస్తున్న ధర్నాకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు.

సంస్థ ద్వారా అందుతున్న సేవల్లో మాజీ అధికారులకు, మాజీ కార్మికులకు మధ్య వనయత్యాసం ఉంటోందని, ఇలాంటి వివక్షత సరైంది కాదని అన్నారు. కార్పొరేట్ వైద్యశాలల ద్వారా వైద్యం అందించే సీపీఆర్ఎంఎస్ పథకంలో మాజీ అధికారుల కుటుంబాలకు రూ.25 లక్షల పరిమితి విధించి, మాజీ కార్మికుల కుటుంబాలకు కేవలం రూ.8 లక్షల పరిమితి విధించడం ఏమిటని ప్రశ్నించారు. అనంతరం సీఎండీని కలిసి వినతి పత్రాన్ని అందించారు.

ఈ కార్యక్రమంలో వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్‌కుమార్, మిర్యాల రంగయ్య, దమ్మాలపాటి శేషయ్య, వంగా వెంకట్, సాబీర్‌పాషా, మాతంగి లింగయ్య, అన్నెం లక్ష్మీనారాయణ, ఆళవందార్ వేణుమాధవ్, బీరయ్య, నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## సీఎండీని కలిసిన ఏసీబీ ఉన్నతాధికారులు

**కొత్తగూడెం, జనవరి 22 - ప్రభాతవార్త:**



సింగరేణి ప్రధాన కార్యాలయంలో సీఎండీ ఎన్.బలరాం నాయక్‌ను ఏసీబీ, విజిలెన్స్ అధికారులతో సింగరేణి సంస్థలో జరిగే మెడికల్ బోర్డు విషయమై సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎండీని ఏసీబీ ఉన్నతాధికారులు కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించారు. అనంతరం సీఎండీ మాట్లాడుతూ... సంస్థలో పనిచేసే ఉద్యోగులు ఎటువంటి దళారులను ఆశ్రయించాల్సిన అవసరంలేదని, మెడికల్ బోర్డు నిర్వహణ పూర్తి పారదర్శకంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. మెడికల్ బోర్డులో పైరవీలకు తావు లేకుండా చేస్తామని అన్నారు. అనంతరం ఏసీబీ ఉన్నతాధికారులు మాట్లాడుతూ... సంస్థలో పనిచేసే అనుమానాస్పద ఉద్యోగుల కదలికలపై పూర్తి నిఘా ఉంచుతున్నామని అన్నారు. ఎవరైనా పైరవీల నెపంతో ఉద్యోగుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నట్లు తెలిస్తే చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని అన్నారు.

## 26వ డివిజన్‌లో అయోధ్య శ్రీరాముని ప్రాణప్రతిష్ఠ వేడుకలు

**-వేడుకల్లో పాల్గొన్న మేయర్ పునుకొల్లు నీరజ**



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**



సోమవారం ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల 26వ డివిజన్ రిక్కాబజార్ శ్రీ దాసాంజనేయ స్వామి దేవస్థానం, సుగ్గుల వారి తోట శ్రీ రామ సాయి జ్ఞాన మందిరం నందు శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర అయోధ్య నందు బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం సందర్భంగా ప్రత్యేక ఆహ్వాన మేరకు ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. హనుమాన్ చాలీసా పారాయణం ముగించిన అనంతరం వారు మాట్లాడుతూ.. అయోధ్యలో రామ మందిరం నిర్మించి రాములవారిని ప్రతిష్ఠించడం చాలా సంతోషకరమని, భారతీయులందరూ గర్వించదగ్గ విషయమని, ప్రత్యేక ప్రసారం ఎల్ఈడీ ద్వారా భారతదేశం అంతట శ్రీరాముని ప్రతిష్ఠ కార్యక్రమం ప్రసారం చేయటం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఆ రాములు వారి చల్లని ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని కోరారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## వికాస తరంగిణి ఆధ్వర్యంలో పలు సాంప్రదాయ కార్యక్రమాలు

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**

అయోధ్యలో శ్రీ రామ మందిర ప్రాణ ప్రతిష్ఠ, పరమహంస పరివ్రాజకకాచార్యులు శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ పెద్ద జీయర్ స్వామివారి పరమపద ఉత్సవం సందర్భాలను పురస్కరించుకొని శ్రీ చిన్న జీయర్ స్వామివారి మంగళాశాసనములతో వికాసతరంగిణి పలు కార్యక్రమములు నిర్వహించారు. ఉదయం 10 గంటలకు కమాన్ బజార్ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయం నుండి భక్త సమూహం శోభాయాత్రగా బయలుదేరి కమాన్ బజార్, కస్బా బజార్, జీవి మాల్, రామాలయం మీదుగా పుల్లఖండం టవర్స్‌కి చేరి అక్కడ సంక్షేప రామాయణం పారాయణం చేయడం జరిగింది. పలువురికి వస్త్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో గార్లపాటి శ్రీహరి, పోలా శ్రీనివాసరావు, ఉషా, పద్మ, రాంబాబు, మధుసూదన్ రావు, పావని, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా కార్యాలయాన్ని ప్రారంభించిన జాతీయ నాయకుడు పొంగులేటి



**కొత్తగూడెం, జనవరి 22 - ప్రభాతవార్త:**

జిల్లా బీజేపీ నూతన కార్యాలయాన్ని జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో సోమవారం బీజేపీ జాతీయ నాయకుడు, మాజీ ఎమ్మెల్సీ, ఖమ్మం పార్లమెంట్ ఇంచార్జి పొంగులేటి సుధాకర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నూతనంగా నియమితులైన జిల్లా అధ్యక్షుడు రంగా కిరణ్‌ను జిల్లా అధ్యక్షుని స్థానంలో కూర్చోబెట్టి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో బీజేపీ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. జిల్లా అధ్యక్షులకు జిల్లా నాయకులు, కార్యకర్తలు సహకరించి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కారణజన్ముడైన నరేంద్రమోడీ సారథ్యంలో ఐదు దశాబ్దాలుగా కలగా నిలిచిపోయిన అయోధ్యలో భవ్య రామమందిర నిర్మాణాన్ని ఆయన హయంలో నిర్మించి ఈ రోజు బాలరామ ప్రాణ ప్రతిష్ఠ నిర్వహించడం గొప్ప కార్యంగా దేశ ప్రజలు భావిస్తున్నారని అన్నారు. ఈ శుభ ముహుర్తాన జిల్లా కార్యాలయాన్ని ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కేవీ రంగా కిరణ్, ఎడ్లపల్లి శ్రీనివాస్‌కుమార్, ముస్కు శ్రీనివాసరెడ్డి, కుంజా ధర్మా, చింతలచెర్వు శ్రీనివాసరావు, బలగాని గోపి, గొట్టిపోలు శ్రీనివాసరావు, పుణ్ణం బిక్షపతి, పోలిశెట్టి వెంకటేశ్వర్లు, వంశీ, బైరి నిర్మల, కేసుగాని శ్రీనివాస్‌గౌడ్, బిజ్జం శ్రీనివాస్‌గౌడ్, దోమల మహేష్, రాయుడు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# చట్టపరమైన చర్యలు తీసుకుంటాం

**- సర్వే నంబర్ 137/1, 137/3 నుంచి 137/9లో 18 ఎకరాలు వివాదం**

**- ఎటువంటి నిర్మాణాలు చేయవద్దు : తహసీల్దార్**

**చుంచుపల్లి, జనవరి 22 - ప్రభాతవార్త:**



మండల పరిధిలోని విద్యానగర్ గ్రామ పంచాయతీలో ఉన్న సర్వే నంబర్ 137/1, 137/3 నుంచి 137/9లో ఉన్న 18 ఎకరాల భూమి వివాదంలో ఉన్నందున ఆ భూమిలో ఎటువంటి నిర్మాణాలు చేయవద్దని తహసీల్దార్ కృష్ణ, ఎంపీవో గుంటి సత్యనారాయణలు సూచించారు. కొన్ని సంవత్సరాలుగా వివాదంలో ఉన్న ఈ 18 ఎకరాలలో ఎవరు ఇంత కాలం నిర్మాణాలు చేపట్టక పోగా నూతనంగా ప్రభుత్వం ఏర్పడటంతో ఆ 18 ఎకరాల భూమిలో రాజకీయ నాయకులు, చోటా మోటా లీడర్ల అండదండలతో నిర్మాణాలు చేపడుతున్నారు. పెద్దలు భూమి తాలూకా వ్యక్తులు సోమవారం జరిగిన గ్రీవెన్‌సడేలో జిల్లా కలెక్టర్‌కు ఈ విషయమై ఫిర్యాదు చేశారు. స్పందించిన జిల్లా కలెక్టర్ సంబంధిత మండల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అధికారులు వివాదంలో ఉన్న ఆ 18 ఎకరాల భూమిని పరిశీలించారు. ఆ 18 ఎకరాల భూమి కోర్టు పరిధిలో ఉందని, కోర్టు తీర్పు ఇచ్చే వరకు ఆ స్థలంలో ఎటువంటి నిర్మాణాలు చేపట్టవద్దని తెలిపారు. నిర్మాణం చేపడుతున్న వారికి నిర్మాణాలు చేపట్టవద్దని నోటీసులు జారీ చేశారు. అనంతరం వివాదంలో ఉన్న 18 ఎకరాలలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఆ స్థలంలో నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ పరిశీలనలో పంచాయతీ, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అపూర్వ ఘట్టాన్ని వీక్షించిన భక్త సమూహం

- అయోధ్య తరహాలో వాడవాడలా పూజలు
- దేవాలయాల్లో స్వామి వారి చుట్టూ ప్రదక్షిణ
- రామనామ స్మరణతో పులకించిన భక్తులు
- శ్రీరాముడి ఆశీర్వాదాలు తీర్థప్రసాదాలు స్వీకరణ





**ప్రభాతవార్త ఖమ్మం, జనవరి 22:**
శ్రీరామ జన్మభూమి మందిరం, అయోధ్య, రామ్‌లల్లా ప్రాణప్రతిష్ట ఉత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం అపూర్వ ఘట్టాన్ని భక్తజన సమూహం అంగరంగ వైభవంగా అత్యంత భక్తి శ్రద్ధలతో వాడవాడలా ప్రతిఇంట అయోధ్య తరహాలో పూజలు జరుపుకున్నారు. జనవరి 22 హిందూ సాంప్రదాయం ప్రకారం పుష్యమాసం శుక్లపక్ష ద్వాదశి రోజున క్షీర సాగర మథనం సమయంలో భూమాతను మోసిన సందర్భంలో ఏదైనా మంచిపని చేయడానికి అనువైన రోజుగా భావించి అపురూప ఘట్టాన్ని మహా అధ్భుతంగా నిర్వహించుకున్నారు. మధ్యాహ్నం 84 సెకన్ల పాటు దివ్యమైన మూహుర్తంలో 12.29 నిమిషాల 8 సెకన్లనుంచి 12.30 నిమిషాల 32 సెకన్ల వరకు బాల రాముడి విగ్రహానికి ప్రాణప్రతిష్ట చేశారు. ఈ మహోత్తర పుణ్యకార్యక్రమాన్ని ఖమ్మం నగరంతో పాటు జిల్లా నలుమూలలా దేవాలయాలను సందర్శించి కలశాలతో చుట్టు ప్రదక్షిణ చేసి రాముడి కృపకు పాత్రులయ్యారు. అయోధ్య నుంచి ఇటీవవల అక్షింతలు అందుకున్న ప్రతిఒక్కరు సాప్రదాయం ప్రకారం వారివారి ఇండ్లలో, దేవాలయాల్లో పూజలు చేశారు. నగరంలోని తెలంగాణ టియన్‌జివోస్ ఇ బ్లాక్ ఏదులాపురం శ్రీ భ్రమరాంబికాసమేత అమరలింగేశ్వర స్వామి శ్రీ సీతారామచంద్ర స్వామి, శ్రీ జ్ఞానసరస్వతి దేవాలయాల్లో భక్తులు పెద్దఎత్తున హాజరై భక్తకోటికి జీవనమార్గ దర్శకులు సీతారామచంద్రస్వామి వారిని కొలిచారు. రామజన్మభూమి అయోధ్య లో జరిగిన ప్రాణప్రతిష్టను వీక్షించడం ద్వారా ఈ పర్వదినంరోజున శ్రీరాముడిని స్మరించుకున్నారు. ప్రాణ ప్రతిష్ట ముగిసిన వెంటనే స్వామివారికి హారతులు ఇచ్చి పాదాలవద్ద పూలను ఉంచి నమస్కరిస్తు వేదమంత్రోచ్చరణ మంగళవాయిద్యాల మధ్య టివిల ముందు వీక్షించిన భక్తులతో యావత్తు నగరం మొత్తం రామనామ స్మరణతో మార్మోగింది. అష్టోత్తర కలశ పంచామృత అభిషేకం తదనంతరం సహస్ర నామార్చన కార్యక్రమాలు జరిగాయి. అనంతరం ఆశీర్వాదాలు తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, కాలనీవాసులు పోలవరపు వీరాంజనేయులు, కోలా రాంబాబు, రాయల మురళి, జ్వాలా నాగేశ్వరరావు, శేషయ్య, ఆదినారాయణ, కోలా నిర్మల, వెంకటనర్సమ్మ, రాధాదేవి, కవిత, నీలిమ, జ్ఞానదేవి, మల్లేశ్వరి, చిట్టెమ్మ, రజని, సునిత, రమ, సుశీల, పుష్ప, పి.రజనీ తదితరులు పాల్గొన్నారు.






## గులాబీ పార్టీకి రాం రాం

- హస్తం గూటికి చేరిక
- మంత్రి తుమ్మల సమక్షంలో స్వాగతం

**రఘునాథపాలెం ప్రభాతవార్త, జనవరి 22:**
రఘునాథపాలెం మండలం మంచుకొండ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై గులాబి పార్టీకి రాం రాం పలికారు. సోమవారం భారాస పార్టీ నాయకులు కార్యకర్తలు ఆ పార్టీని వీడి ఖమ్మం నియోజకవర్గ ఎమ్మెల్యే వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వారందరినీ స్వాగతించి మెడలో కాంగ్రెస్ కండువాలు వేసి హస్తం గూటికి చేర్చుకున్నారు. మంచుకొండ సర్పంచ్ వాంకుడోతు విజయ దీపక్‌నాయక్ ఆద్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన వారి వివరాలను మంత్రికి జాబితా అందచేసిన అనంతరం సానుకూలతను వ్యక్తం చేసి పార్టీలో చేర్చుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కొత్తా, పాత తారతమ్య భేధం లేకుండా నాయకులు కార్యకర్తలు పార్టీ అభివృద్ధికి కట్టుబడి పనిచేయాలని వారికి ఎల్లవేళలా నియోజకవర్గ శాసనసభ్యుడిగా మంత్రిగా అండగా వుంటానని భరోసా కల్పించారు. పార్టీలో చేరినవారిలో భూమా నరేష్, నునావత్ సురేష్, దొడ్ల ఉప్పి, భూక్యా శంకర్, ధరావతు శివ, భూక్యా వెంకటేష్, లింగాల నాగరాజు, దంతాల సాయిబాబా, అల్లిక శ్రీకాంత్, బాదావతు లింగ్య, భూక్యా నాగ, భూక్యా ఉప్పి, భూక్యా లక్ష్మా, వాంకుడోతు సుక్యా, భూక్యా వినోద్, బాణోత్ అల్లు, జాటోతు భద్రం, బాణోతు రమేష్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ ఛైర్మన్ మానుకొండ రాధాకిశోర్ నాయకులు మందడపు భాస్కర్‌రావు, మలీదు జగన్, అరివికట్ల ప్రేమ్‌కుమార్, దొంతిబోయిన సత్యనారాయణ, గుత్తా వెంకటేశ్వరరావు, భూక్యా భద్రునాయక్, దోమకంటి నాగేశ్వరరావు, అర్వపల్లి వీరయ్య, దారావతు కోటేశ్వరరావు, వంగర వినయ్, అర్వపల్లి శ్రీను, తేజావత్ బాసు, భూక్యా గణేష్, భూక్యా చంద్రం పాల్గొన్నారు.

## హిందువుల దశాబ్దాల కల సాకారమైంది

బీజేపీ గిరిజన మోర్చా జనరల్ సెక్రటరీ... జాటోత్ మోహన్

**ఖమ్మం, జనవరి 22, ప్రభాతవార్త :**



అయోధ్యలో రామ్ లల్లా విగ్రహ ప్రతిష్ఠతో హిందువుల 500ల ఏళ్ళ కల సాకారం అవ్వడం పట్ల బీజేపీ పార్టీ బీజేపీ గిరిజన మోర్చా జిల్లా జనరల్ సెక్రటరీ జాటోత్ మోహన్ హర్షం వ్యక్తం చేశారు. ఎక్కడైనా రాముని జన్మ జరిగిందో... అక్కడే ఆలయ నిర్మాణానికి విగ్రహ ప్రతిష్టకు కృషి చేసిన ప్రదాన మంత్రి మోడీకి హిందువుల పక్షాన దన్యవాదాలు తెలిపారు. ఎంతో మంది బలిదానాలు ఎన్నో ఏళ్ళ నాయపోరాటం తర్వాత హిందువుల కల సాకారం కావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. యావత్ హిందుల నిరీక్షణ ఫలించడం పట్ల ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు.

## స్మార్ట్ కిడ్జ్‌లో జైశ్రీరామ్ ఉత్సవం




- ఆకట్టుకున్న చిన్నారుల జైశ్రీరామ్ అక్షరాలతో ప్రదర్శన

**ఖమ్మం విద్యా విభాగం, జనవరి 22, ప్రభాతవార్త**
స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో సోమవారం జైశ్రీరామ్ ఉత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాల చిన్నారులు జైశ్రీరామ్ అక్షరాల ఆకృతిలో నిర్వహించిన ప్రదర్శన ప్రత్యేకతను సంతరించుకుంది. జైశ్రీరామ్ ఫ్లాష్ కార్డ్స్ తో విద్యార్థులు ఉత్సాహంగా ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. అయోధ్య రామాలయం లో బాల రాముడి ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవం సందర్భంగా పాఠశాలలో ఈ జైశ్రీరామ్ ఉత్సవాన్ని ఘనంగా జరిపారు. అయోధ్య లైవ్ కార్యక్రమాన్ని పాఠశాల చిన్నారులు స్క్రీన్ పై తిలకించి పులకించి పోయారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ 500 సంవత్సరాల నాటి కల సోమవారం సాకారమైన సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా ఆధ్యాత్మిక సంబరాలు నిర్వహి స్తున్నారన్నారు. పితృ వాక్య పరిపాలనకు జగదభి రాముడు ప్రతీ కగా నిలిచి ధర్మ సంరక్షణ కోసం కృషి చేసి న మహా వ్యక్తి అని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింత నిప్పు సుకన్య, పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యా యులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వైభవోపేతంగా శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవస్థానంలో హోమం



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
అయోధ్యలో శ్రీరామ మందిర ప్రాణ ప్రతిష్ట సందర్భంగా శ్రీ అభయ ఆంజనేయ స్వామి రోడ్ నెం.9లో గల దేవాలయ ఆవరణలో శ్రీసీతారామ లక్ష్మణ విగ్రహాలకు ప్రత్యేక పూజాలు నిర్వహించారు. పండితులు మధూసుదన్ శర్మ, గిరి ప్రసాద్ శర్మలు ఆలయంలో ప్రత్యేక హోమాలు నిర్వహించారు. భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని అయోధ్యలో జరిగే శ్రీరాముని ప్రతిష్ట కార్యక్రమాలను వీక్షించారు. భారీ సంఖ్యలో హాజరైన భక్తులకు తీర్ద ప్రసాదాలు, రకరకాల ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు, కార్యదర్శులు, సభ్యులు పాల్గొన్నారు. కోలాటాలు ప్రత్యేకంగా నిలిచాయి.

## శ్రీ విజ్ఞాన్‌లో జై శ్రీరాం

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 22 :**
మణుగూరు మండల కేంద్రంలోని గుట్టమల్లారం గ్రామంలో గల శ్రీవిజ్ఞాన్ స్కూల్ నందు విద్యార్థులు సోమవారం అయోధ్యలో చారిత్రాత్మకమైన రోజు బాలరాముని విగ్రహ ప్రాణప్రతిష్టలో భాగంగా ప్రత్యేకంగా జై శ్రీరాం ఆకారంలో విద్యార్థులు ఏర్పాడ్డారు. విద్యార్థులు జై శ్రీరాం ఆకారంలో కూర్చుని భక్తి చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ సాంబశివరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.






# శ్రీరామ ఉత్సవం ప్రత్యేక పూజలు

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 22 :
మణుగూరు పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ నందు అయోధ్యలో అత్యంత చారిత్రాత్మకమైన రోజు బాలరాముని ప్రాణ ప్రతిష్ట సందర్భంగా మణుగూరు సనాతనధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో సోమవారం శ్రీరామ ఉత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గణపతి పూజ పుణ్యహవాహనం, అఖండ దీపారాధన, మండపారాదన పూజలు పట్టణ పురోహితులు వి.శేషగిరి శర్మ నిర్వహించారు. హనుమాన్ చాలీసా, శ్రీరాముని భక్తి గీతాలు ఆలపించారు. మండలంలోని నలుమూలల నుండి పెద్ద ఎత్తున



తరలి వచ్చిన భక్త జనం శ్రీరామునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీంతో జై శ్రీరామ జై జై శ్రీరాం అంటూ రామనామస్మరణంతో ప్రధాన కూడళ్లలో మార్మోగింది. ప్రత్యేకంగా పట్టణంలో భక్తులు విక్షించేందుకు ఎల్ఈడీ స్క్రీన్ ఏర్పాటు చేశారు. మణుగూరు డీఎస్పీ ఎస్వీ రాఘవేంద్రరావుతోపాటు పలువురు పట్టణ ప్రముఖులు శ్రీరామ ఉత్సవంలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఇంటికి రామమందిరంతోపాటు పవిత్ర అక్షింతలు అందజేశారు. పట్టణ ప్రముఖులు, రామదండు, సనాతన ధర్మ పరిరక్షణ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్యలో బాలరాముని ప్రాణప్రతిష్ట సందర్భంగా ప్రత్యేకపూజలు

అశ్వాపురం,జనవరి22,ప్రభాతవార్త.



అయోధ్యలో బాలరాముని ప్రాణప్రతిష్ట సందర్భంగా సోమవారం మండల ప్రజలు ఆలయాలలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. అశ్వాపురంలోని కోదండరామ ఆలయంలో మిట్టగూడెంలోని శ్రీరామ్‌నగర్ తండా ఆలయంలో సీతారామపురంలోని అభయాంజనేయస్వామి ఆలయంలో మొండికుంటలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీసీతారామాంజనేయ ఆయంలో మల్లెలమడుగులో నిర్మాణంలోవున్న శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో నెల్లిపాకబంజరలోని ఆంజనేయస్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీతామాపురం ఆలయంలో భక్తులు భజనలు చేశారు. భక్తులకు తీర్ధ ప్రసాదాలు పంచిపెట్టారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయాలన్ని భక్తులతో కిటకిటలాడాయి. అయోధ్యలో నిర్వహించిన బాలరాముని ప్రాణప్రతిష్ట కార్యక్రమాన్ని టీవీలలో ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షిస్తూ పూజా కార్యక్రమాలు చేపట్టారు. సాయంత్రంవేళ ప్రతి ఇంటిముందు మహిళలు ముగ్గులువేసి ఐదుకు తగ్గకుండా దీపాలు వెలిగించారు. జీవితం ధన్యమనుకుంటూ భక్త పారవశ్యంతో పులకితులైనారు.

## నూతనంగా నిర్మిస్తున్న ఆలయానికి అయోధ్య అక్షింతలు అందజేత

అశ్వాపురం,జనవరి22,ప్రభాతవార్త.



అయోధ్య తీర్థట్రస్టు ద్వారా బాలరాముని ప్రాణప్రతిష్టకు వచ్చిన అక్షింతలను సోమవారం భీజేపీ రాష్ట్రనాయకులు ఐకార్ సభ్యులు ముస్కు శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా మొండికుంటలో నిర్మిస్తున్న శ్రీ సీతారాముల ఆలయ నిర్మాణ కమిటి చైర్మన్ సర్పంచ్ మర్రి మల్లారెడ్డికి అందజేశారు. నూతనంగా నిర్మిస్తున్న ఆలయంలో శ్రీ సీతారామాంజనేయ చిత్రపటాలను పెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు పానకం పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ ఆంజనేయస్వామి విగ్రహప్రతిష్టలో పాల్గొన్న దోసపాటి

అశ్వాపురం,జనవరి22,ప్రభాతవార్త.

అయోధ్యలో బాలరాముని ప్రాణప్రతిష్ట సందర్భంగా మండల కేంద్రంలోని కాలువబజార్‌లోవున్న సాయిబాబా ఆలయంలో సోమవారం శ్రీ ఆంజనేయస్వామి విగ్రహప్రతిష్ట చేశారు. విగ్రహప్రతిష్ట కార్యక్రమానికి శ్రీ శివ కామేశ్వరి గ్రూప్స్ డైరెక్టర్ దోసపాటి పిచ్చేశ్వరరావు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఒరుగంటి రమేష్ కొర్లకుంట రాంబాబు మల్లాది శ్రీనివాసరావు జీ ఎస్ రావు కె వి రావు తదితరులు పాల్గొన్నారు.



## లయన్స్ పానకం పంపిణీ

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 22 :




మణుగూరు పట్టణంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం అయోధ్యలో చారిత్రాత్మకమైన రోజు కళియుగ దైవం బాలరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ట సందర్భంగా పానకం పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు గాజుల పూర్ణచందర్‌రావు, ముత్తంశెట్టి నాగేశ్వరరావు, డాక్టర్ దుస్సా సమ్మయ్య, చింతపల్లి శ్రీరాములు(రాంబాబు), అడబాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అభయాంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 22 :



పినపాక మండలం సరిహద్దులోని టి.కొత్తగూడెం గ్రామంలో నాసిరెడ్డి వినయ్‌కుమార్‌రెడ్డి స్మారకార్థం నిర్మించిన శ్రీ అభయాంజనేయస్వామి ఆలయంలో సోమవారం అయోధ్యలో చారిత్రాత్మకమైన బాలరాముని విగ్రహ ప్రాణప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలి రావడంతో భక్తుల శ్రీరామ నామస్మరణంతో ఆలయం మార్మోగింది. అత్యంత భక్తి శ్రద్దలతో ఆంజనేయస్వామికి పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. తొలుత మహిళల కోలాటాలు, భజనలతో రామనామ కీర్తలను ఆలపించారు. అనంతరం ఆలయ కమిటీ ఛైర్మన్ నాసిరెడ్డి విజయ్‌భాస్కర్‌రెడ్డి, జాతీయ మిర్చి బోర్డు డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి, కావేరి ఏజెన్సీ యాజమాని దాట్ల శ్రీనివాసరాజులు భక్తులతో కలిసి జాగృతి ప్రత్యేక సంచిక ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాసిరెడ్డి, కృష్ణారెడ్డి, పాడి దామోదర్‌రెడ్డి, పెద్ద ఎత్తున భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్‌పై అవగాహన

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 22 :



మణుగూరు పట్టణంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ వారి సహకారంతో పోలూరి రాము జానపద కళాబృందం ఆధ్వర్యంలో ఎయిడ్స్‌పై అవగాహన కల్పించారు. వట్టి సాగర్‌రెడ్డి, సీహెచ్ నాగేంద్ర, రజిని, నీరజా, జాన్సీ, ప్రసన్న, నాగలక్ష్మి, పుల్లారావు, సతీష్, గురువయ్య, లలిత తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తాం

### -ఎంపీటీసీల పోరం జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిపూడి కోటేశ్వరరావు

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 22 :




ప్రజా సమస్యలను వెంటనే పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా కృషి చేస్తామని ఎంపీటీసీల పోరం జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిపూడి కోటేశ్వరరావు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు మండలం కూనవరం గ్రామపంచాయతీ కార్యాలయం నందు నిర్వహించిన గ్రామ సభలో పాల్గొని మాట్లాడారు. ప్రజలు స్థానికంగా ఉన్న సమస్యలు గ్రామ సభ దృష్టికి తీసుకురావాలని, ఇక్కడ పరిష్కారం కాని సమస్యలను మండల పరిషత్‌లో పరిష్కరిస్తామని అన్నారు. ప్రజాసమస్యలు పెద్ద ఉంటే వాటిని వెంటనే స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కలగూర శంకర్, సురేష్, కళావతి, రమేష్, నాగరాజు, ఎనిక బాలు, రామకృష్ణ, సెక్రటరీ సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

## జై శ్రీరామ్.. జై శ్రీరాం...

### -ప్రతి గ్రామంలో రామనామస్మరణం

### -శ్రీరామునికి ప్రత్యేక పూజలు

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 22 :
మణుగూరు మండలంలో సోమవారం గ్రామాలన్నీ శ్రీరామనామస్మరణతో మార్మోగాయి. మండలంతోపాటు పట్టణంలో సకల దైవభక్తుల అయోధ్యలో బాలరాముని విగ్రహ ప్రాణప్రతిష్ట మహోత్సవంలో భాగంగా ప్రతి గ్రామంలో అంగరంగవైభవంగా శ్రీరామునికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి గ్రామంలో రామాలాయాల వద్ద, ప్రధాన కూడళ్లలో గణపతి పూజ, అఖండ దీపారాదన, మండపారాదనతోపాటు హనుమాన్ చాలీసా భక్తి గీతాలు ఆలపించారు. శ్రీరామునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి జై శ్రీరాం.. జై శ్రీరాం... అంటూ రామనామస్మరణతో భక్తి పారవశంతో తరించిపోయారు. భక్తులు ప్రతి ఇంటిపై జై శ్రీరాం అనే జెండాతోపాటు ఇంటి ముందు పచ్చని తోరణాలు ఏర్పాటు చేశారు. ఆలయాల్లో స్వామి వారి కళ్యాణంతోపాటు శోభా యాత్ర నిర్వహించారు. అన్నదానం కార్యక్రమాలు ఏర్పాటు చేసి భక్తులకు పానకం అందజేశారు. ఆయా ఆలయాల వద్ద కమిటీల సభ్యులు భక్తులకు ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించారు.



# రామకృష్ణాపురంలో వైభవంగా రామ మందిరం ప్రతిష్ట పూజలు

## జైశ్రీరామ్ నినాదంతో మారుమ్రోగిన దేవాలయం

కామేపల్లి, జనవరి 22 ప్రభాతవార్త:
కామేపల్లి మండలం రామకృష్ణాపురం గ్రామంలో వేంచేసి ఉన్న స్వచ్ఛ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో అయోధ్యలో బాల రాముని మందిరం ప్రాణ





ప్రతిష్ట కార్యక్రమంను పురస్కరించుకొని సోమవారం అత్యంత భక్తిశ్రద్ధలతో 11సార్లు హనుమాన్ చాలీసా పారాయణం కార్యక్రమం నిర్వహించారు. శ్రీరామ జయ రామ జయ జయ రామ నామ సంకీర్తన కార్యక్రమంను దిగ్విజయంగా నిర్వహించారు. దేవాలయంలో జై శ్రీరామ్, శ్రీరామ జయ రామ జయ జయ రామ అనే నామ మంత్రంతో గ్రామంతో పాటు దేవాలయం మారుమ్రోగిపోయింది. తొలుత భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేకంగా ఎల్ఈడి స్క్రీన్ పై ప్రత్యక్ష



ప్రసారంను వీక్షించారు. అట్టి ప్రసారం వీక్షించడానికి తండోపతండాలుగా దేవాలయం వద్దకు భక్తులు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అమిరినేని వెంకటేశ్వర్లు, భాగం రంగారావు, పోలూరి రామచంద్రయ్య, కొమ్మినేని భద్రయ్య, కాపర్తి వెంకటాచారి, అమిరినేని దయానంద్, హనుమాన్ భక్తమండలి కన్వీనర్ బైరోజు శ్రీనివాసచారి, పేరసాని సందీప్, నరేష్,



హేమంత్, జానకిరామ్, భారతమ్మ, సులోచన, సీత, జానకి, రమాదేవి, అనంతలక్ష్మీ, వెంకటలక్ష్మీ, సుజాత తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మండల వ్యాప్తంగా భక్తులు, గ్రామస్తులు వివిధ దేవాలయాలలో ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, శోభయాత్ర వంటి కార్యక్రమాలను కోలాహలంగా పండుగ వాతావరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు భక్తి భావంను చాటుతూ ఆనందంతో నృత్యాలు కూడా చేశారు.




## ప్రభుత్వ గురుకులాలను సద్వినియోగం చేసుకోండి :ఎమ్మెల్యే



ఇల్లందు,అర్బన్,జనవరి,ప్రబాతవార్త22:
రాష్ట్ర ప్రభుత్వం అధీనంలో కొనసాగే అన్ని రకాల గురుకులాలను ఆర్హులైన విద్యార్థులందరు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరం కనకయ్యవిద్యార్థులకు విజ్ఞప్తి చేశారు. సోమవారం పట్టణంలోని ముస్లీం మైనార్టీ జూనియర్ కళాశాలకు సంబందించి అడ్మిషన్స్ ప్రారంభోత్స ప్రచార ర్యాలీనిఅయన ప్రారంభించారు. ఈ సందర్భంగ అయన మాట్లాడుతూ, గత ప్రభుత్వం కంటే మేరగైన సదుపాయాలను విద్యార్థులకు అందించేందుకు కాంగ్రెస్‌పటిష్టమైన ప్రనాళిక రూపొందిస్తుందన్నారు. కార్పొరేట్ స్థాయి విద్యను, సదపాయలు గురుకాల పాఠశాలలు, జూనియర్ కళశాలల్లో కలిపించన్నుట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డీవి, ప్రిన్సిపల్ మూద్దాఫిర్‌ఖాన్, పీడీ నజీమ్, తదితరులు పాల్గొన్నారు. అయనను ముస్లీం మత పెద్దలు ఘనంగా సన్మానించారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి: ఎమ్మెల్యే రాందాస్‌నాయక్



వైరా,జనవరి22,ప్రభాతవార్త:
రాజీవ్ క్రికెట్ అసోసియేషన్ వైరా వారి ఆధ్వర్యంలో సంక్రాంగి పండుగ సందర్భంగా అయ్యప్ప స్వామి ఆలయం ఎదురుగా ఉన్నటువంటి గ్రౌండ్‌లో ఓపెన్ టోర్నమెంట్ క్రికెట్ పోటీల్లో ప్రధమ బహుమతిని రాయల్స్ టీమ్ వైరా, ద్వితీయ బహుమతిని ఆర్‌సిఎం చర్చి వారు గెలుచుకున్నారు. అనంతరం జరిగిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, ఋన్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్ గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలు స్నేహపూర్వక వాతావరణంలో నిర్వహించిన రాజీవ్ క్రికెట్ అసోసియేషన్ నిర్వాహకులు ఎన్ఎస్‌యుఐ నియోజకవర్గ అధ్యక్షులు గరిడేపల్లి కిషోర్, షేక్ అంజద్‌పాషాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ నాయకులు మిట్టపల్లి నాగి, పొదిల హరినాథ్, దార్న రాజశేఖర్, దొడ్డా పుల్లయ్య, మచ్చా బుజ్జి, బిడికె. రత్నం, శ్రీరామనేని తిరుపతిరావు, సయ్యద్ అన్వర్, ఎన్ఎస్‌యుఐ నియోజకవర్గ ఉపాధ్యక్షులు బొల్లం గోపిచంద్, బోళ్ళ గంగారావు, వార్డు కౌన్సిలర్ లక్ష్మీబాయి, పోలా శ్రీను, చెరుకూరి కిరణ్, బిక్యా, మోదుగు లక్ష్మయ్య, బుడిగి వెంకన్న, షేక్ అనీఫ్, వజ్రం, సన్నీ, నరేష్, నిఖిల్, సాయి, లాలయ్య, రాజీవ్ క్రికెట్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజాపంథా ఇక నుండి మాస్ లైన్

కామేపల్లి, జనవరి 22 ప్రభాతవార్త :
సీపీఐ ఎంఎల్ పార్టీలు ఒక్కటిగా విలీనం అయ్యాయని ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు తేలు రాకేష్ సోమవారం తెలిపారు. దీంతో ఆల్ ఇండియా విప్లవ పార్టీగా సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ ఆవిర్భవించిందన్నారు. కార్మిక, ప్రజా ఉద్యమానికి ముఖ్యమైన భూమిక పోషిస్తుందని అన్నారు. 3విప్లవ పార్టీలు ఒక్కటైన సందర్భాన్ని పురస్కరించుకుని మార్చి 3వ తేదీన ఖమ్మంలోని ఎస్ఆర్ అండ్ బిజీఎన్ఆర్ కాలేజీ నుండి పెవిలియన్ గ్రౌండ్ వరకు వేలాది మందితో భారీ ర్యాలీ, అనంతరం ఏ పెవిలియన్ గ్రౌండ్‌లో బహిరంగ సభ, మార్చి 4,5వ తేదీలలో భక్తరామదాసు కళాక్షేత్రంలో 500మంది ప్రతినిధుల సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మార్చి 3,4వ తేదీలలో ఖమ్మంలో జరిగబోయే 3 విప్లవ పార్టీల ఐక్యత మహాసభకు ప్రజలు వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## గ్రామపంచాయతీ కార్మికలు మహాసభల వాల్‌పోస్టర్స్ ఆవిష్కరణ



ఇల్లందు,రూరల్,జనవరి, ప్రబాతవార్త21:
ఈ నెల 28న వనపర్తి జిల్లా కేంద్రలో నిర్వహించే ఇఫ్టూ అనుబంధ తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యునియన్ రాష్ట్ర ప్రథమమహాసభలకు సంబంధించిన వాల్‌పోస్టర్లను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగ అ సంఘం జిల్లా కార్యదర్శి యకుబ్‌షావాలి మాట్లాడుతూ, కార్మికులనఉ పర్మినేంట్ చేయాలని, ఉద్యోగ భద్రత కలిపించాలని, జీఓ నంబర్ 50ను రద్దు చేయలని, పీఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యూటీ వంటి హక్కులనుకలిపించాలని, భీమా సౌకర్య, ప్రమాద బీమా రూ.10లక్షలు కలిపించాలని డిమాండ్ చేస్తు ప్రభుత్వానికి నివేధిక ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలోపాయం వెంకన్నగోపి, శ్రీకాంత్, చిట్టిబాబు, ముత్తమ్మ, శ్రీదేవి, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## గొడుగు వితరణ



వైరా,జనవరి22,ప్రభాతవార్త:
వైరా లయన్స్‌క్లబ్ వారి ఆధ్వరనయంలో చిరు వ్యాపారి రోజువారి జీవనోపాధి నిమిత్తం ఎండలో తోపుడు బండి మీద వైరాలోని కొత్త బస్టాండ్ వద్ద పండ్లు అమ్ముకుంటున్న వీధి వ్యాపారికి లయన్స్‌క్లబ్ వారు ప్రత్యేకంగా తయారు చేయించిన గొడుగు క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు చేతుల మీదుగా తేళ్ళూరి ప్రసాద్‌కు అందించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి అబ్బూరి రమేష్, కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు, కాటేపల్లి రామకృష్ణ, చెరుకూరి శ్రీనివాసరావు, కొణతం రాజారావు, పైడిపల్లి శ్రీనివాసరావు, తాటికొండ రాము, కాటేపల్లి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## రామాలయాల్లో పూజా కార్యక్రమం





ఇల్లందు,అర్బన్,జనవరి, ప్రబాతవార్త22:
అయోధ్యలో జరుగుతున్న శ్రీ బాలరాముడి విగ్రహప్రతిష్ట మహోత్సవ కార్యాక్రమానిక అనుసందానం నిర్వహించే ప్రత్యేక పూజా కార్యాక్రమాలను ఇల్లందుపట్టనంలోని పలుఅలయాల్లో అత్యంతం ఘనంగా నిర్వహించారు. అన్ని రామాలయల్లో నిర్వహకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని రామ్‌దేవ్ బాబా మందిరంలో నిర్వహించిన ఈ కార్యమ్రంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య, మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటీ వేంకటేశ్వరరావులు పాల్గోని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇదిఇలా ఉండగ పట్టనంలో వాసవీక్లబ్, బాలాజీ రామ్‌దేవ్ బాబా మందరి నిర్వహకులు వేరువేరుగా శ్రీ రాముడి శోభయాత్రను నిర్వహించారు.

## పట్టణం పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారు :డి.వి



ఇల్లందు,రూరల్,జనవరి, ప్రబాతవార్త22:
పట్టణంలోని తెల్లవారుజాము నుంచే కొనసాగుతున్న పారిశుద్ధ్య పనులను మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు పర్యవేక్షించారు. ఈ సందర్భంగపట్టణంలో పలు వార్డుల్లో జరుతున్న పనులను అయన పరిశీలించి కార్మికులకు పలు సూచనలు సలహాలు అందించారు. పట్టణం పరిశుభ్రంగా ఉంటేనేప్రజలు ఆరోగ్యంగా ఉంటారిని పట్టణం ప్రజల ఆరోగ్యం మున్సిపల్ కార్మికులమైన మీపై వీటిని పర్యవేక్షించే మాపై ఉందన్నారు. ఇల్లందు మున్సిపాల్టీకిదేశంలో ప్రత్యేక గుర్తింపు తీసుకోని రావటంలో పారిశుద్ధ్య కార్మికుల కృషి వెలకట్టలేనిదన్నారు. అయన వెంట మేనేజర్ ఆంకుషావళి, రాధాకృష్ణ, శ్రీను, ఫిటర్, ఈశ్వరయ్య, ఆంజాద్, ప్రకాష్, కళ్యాణ్, లక్ష్మిన్ పాల్గొన్నారు.

# జై శ్రీరామ్ నినాదాలతో దద్దరిల్లిన పేట

## భారీ స్క్రీన్‌లో ప్రతిష్ఠ వేడుక తిలకించిన భక్తులు



__అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:__ అయధ్యలోని శ్రీరామ జన్మభూమిలో శ్రీబాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని పురస్కరించుకొని మండల కేంద్రం అశ్వారావుపేటలో జై శ్రీరామ్ నినాదాలతో పురవీధులు దద్దరిల్లాయి. పట్టణంలో



ఎటుచూసిన కాషాయి జెండాలు దర్శనమిచ్చాయి. సోమవారం ఉదయం నుండి పట్టణంలోని రామాలయం, ఆంజనేయ స్వామి దేవాలయం, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంతో పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రకమాలు నిర్వహించారు. రామ భక్తుల ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ద్విచక్రవాహన శోభాయాత్ర నిర్వహించారు. జై శ్రీరామ్ నినాదాలో ఆధ్యంతం శోభాయాత్ర శోభాయమానంగా సాగింది. ఇదిలా ఉండగా శ్రీరాముని ప్రతిష్ఠ పురస్కరించుకొని అయోధ్యలో



జరుగుతున్న ప్రతిష్ఠ క్రతువును తిలకించేందుకు గాను పలుచోట్ల ఎల్ఇడి స్క్రీన్‌లు ఏర్పాటు చేశారు. స్తానిక ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రతిష్ఠ వేడుకను తిలకిస్తూ పురోహితులు, పలువురు కన్నీటి పర్వంతమయ్యారు. స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో భక్తులు 108 శ్రీరామ నామాలు వ్రాయడం, రామనామ జపం, హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమాలు



జరిపారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం దేవాలయాల వద్ద దీపారాధనలు నిర్వహించారు. భక్తులు బాణసంచా కాల్చి సందడి చేశారు. మహిళలు గృహ సముదాయాల వద్ద పచ్చని తోరణాలు, ఇంటి ముందల రంగ వల్లులు వేసి, దీపారాధనలు చేశారు.




## ఆటో డ్రైవర్‌లను ప్రభుత్వం ఆదుకోవాలి



__అశ్వారావుపేట రూరల్, జనవరి 22 ప్రభాతవార్త:__ ఉచిత బస్ ప్రయాణం వలన ఉపాధి కోల్పోయిన ఆటో, క్యాబ్ డ్రైవర్‌లను ప్రభుత్వం ఆదుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం స్థానిక ఆటోస్టాండ్‌లోజరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్‌లకు ఉపాధి లేక అవస్థలు పడుతున్నారని వీరికి ప్రభుత్వం రూ. 4500లు ఇచ్చి ఆదుకోవాలని అన్నారు. ప్రభుత్వాలు ఆటో కార్మికుల కోసం ఎటువంటి సామాజిక భద్రత పథకాలు ప్రవేశ పెట్టక పోగా యాక్ట్‌లతో అధిక జరీమానాలు విధిస్తూ ఇబ్బందులకు గురిచేస్తుందని అన్నారు. ప్రమాదకరంగా ఉన్న సెక్షన్ 106(1)(2)ను రద్దు చేయాలని, రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముక్తేశ్వరావు, శ్రీను తదితర ఆటో డ్రైవర్‌లు పాల్గొన్నారు.

## యుఆర్ఎస్‌లో చేరిన బాల కార్మికుడు

__అశ్వారావుపేట టౌన్, జనవరి 22 ప్రభాతవార్త:__ స్థానిక హైస్కూల్ పరిధిలో బడిబయట విద్యార్థిని సర్వేలో గుర్తించి యుఆర్ఎస్‌లో చేర్పించారు. పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న





కుప్పాల యశ్వంత్ గత కొంత కాలంగా చదువు నిలిపి మోటర్ సర్వీసింగ్ సెంటర్‌లో పని చేస్తున్నాడు. తల్లి దండ్రులు ఎంత చెప్పినా పాఠశాలకు వెళ్ళక పోవడంతో బడి బయట సర్వేలో గుర్తించిన కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు హరిత, కాంప్లెక్స్ సిఆర్‌ప ప్రభాకరాచార్యులు గుర్తించి విద్యార్థికి, విద్యార్థి తల్లికి కౌన్సిలింగ్ నిర్వహించారు. బడికి రానని మొండి కేసిన విద్యార్థిని ఒప్పించి కొత్తగూడెం అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్‌లో చేర్పించారు. కాగా అక్కడ విద్యార్థికి అన్ని సౌకర్యాలతో విద్య లభిస్తుంది.

## రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

__ప్రభాతవార్త-బాలసముద్రం:__ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు హనుమకొండ తాహాసీల్దార్ విజయ్ కుమార్ ద్వారా ప్రభుత్వానికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. మన రాష్ట్రంలో ఏర్పడిన ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆల్ ఇండియా కిసాన్ ఫెడరేషన్(ఏఐకేఎఫ్) రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని కోరవడం జరిగింది. ఈ సందర్భంగా ఆల్ ఇండియా కిసాన్ ఫెడరేషన్ హన్మకొండ జిల్లా కార్యదర్శి ఎంరెడ్డి హంసరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు పరచాలని 2 లక్షల రైతు పంట రుణాలను మాఫీ చేయాలని రైతు భరోసా కింద ఎకరాకు 15వేల రైతుల ఖాతాలో జయ చేయాలని రైతుల వరి పంటకు బోనస్‌గా ప్రకటించిన క్వింటాకు 500 తక్షణమే అమలు చేయాలని రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని వ్యవసాయ కార్మికులకు 12000 చొప్పున ఇవ్వాలని కౌలు రైతులను గుర్తించి గుర్తింపు కార్డులను ఇచ్చి రైతు భరోసా రైతు బీమా పంట రుణాలు, పంట నష్టపరిహారాలు ఇవ్వాలని అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు పట్టాలు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని ప్రభుత్వ భూములను రక్షించి పేదలకు పంచాలని ధరణిలోపాలను సవరించి వాస్తవ సాగుదారులను గుర్తించి రికార్డులలో నమోదు చేయాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య కార్యదర్శి గడ్డం నాగార్జున, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమైఖ్య జిల్లాకార్యదర్శి మాస్ సావిత్రి, జిల్లా కమిటీ సభ్యులు ఎండి. ఉస్మాన్, ఎండి అస్రఫ్, రాజక్క, సుధాకర్, రవి, ఇతరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్‌కు వినతి



__అశ్వారావుపేట అర్బన్, జనవరి 22 ప్రభాతవార్త:__ తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ టిఎస్ ఎఫ్‌డిసిని రద్దు చేసి ఆ భూములను పేదలకు పంచాలని కోరుతూ ఆదివాసి జీవన విధానం ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త క్రాంతి మాట్లాడుతూ కొందరు తమకున్న పలుకుబడితో చట్టాలను తమకు అనుకూలంగా మార్చుకొని ఏజెన్సీలోని అటవీ భూములను కారుచౌకగా లీజులకు తీసుకుంటున్నారని అన్నారు. ఇలా దాదాపు 4949 ఎకరాల భూములు 48 సంవత్సరాలుగా ఎఫ్‌డిసి అనుభవిస్తుందని ఈ భూముల్లో అటవీ అభివృద్ధి ఏమాత్రం జరగడం లేదని కావున ఇట్టి భూములను పేదలకు పంచాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి నాయకులు సోయం బాబూరావు, తాటి రవి, స్వరాజ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ద్వారకా తిరుమలకు భక్తుల పాదయాత్ర



__అశ్వారావుపేట రూరల్, జనవరి 22 ప్రభాతవార్త:__ అయోధ్య బాల రామ విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం ద్విగ్విజయంగా పూర్తి కావడంతో అశ్వారావుపేట పట్టణానికి చెందిన బాల్య మిత్రులు ద్వారాకా తిరుమలకు పాదయాత్ర తలపెట్టారు. ఈ క్రమంలో అశ్వారావుపేటకు చెందిన మిత్ర బృంద సభ్యులు జై శ్రీరామ్ నినాదాలతో ఆంధ్రప్రదేశ్‌లోని ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకునేందుకు సోమవారం సాయంత్రం పాదయాత్రగా బయలు దేరారు.

## సిసి రోడ్డు నిర్మాణానికి భూమిపూజ



__అశ్వారావుపేట రూరల్, జనవరి 22 ప్రభాతవార్త:__ మండల పరిధిలోని వినాయకపురం పంచాయతీలోని బిల్లుడూగూడెం గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణానికి సోమవారం భూమిపూజ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్, ఉప సర్పంచ్‌లు కొబ్బరి కాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వినాయకపురంలో ఘనంగా విగ్రహాల ఊరేగింపు



__అశ్వారావుపేట రూరల్, జనవరి 22 ప్రభాతవార్త:__ మండల పరిధిలోని వినాయకపురం గ్రామంలో సోమవారం శ్రీ సీతారామ చంద్ర స్వామివార్ల విగ్రహాల ఊరేగింపు కార్యక్రమాన్ని ఘనంగా



నిర్వహించారు. అయోధ్యలోని శ్రీరామ జన్మభూమిలో బాల రాముని ప్రతిష్ఠ క్రమంలో గ్రామంలో నూతనంగా నిర్మించనున్న రామాలయంలో ప్రతిష్ఠించనున్న విగ్రహాలను భక్తిశ్రద్ధలతో గ్రామంలో ఊరేగించారు. కోలాట నృత్యాలు, డప్పు వాయిద్యాలు జై శ్రీరామ్ నినాదాలతో ఊరేగింపు మహోత్సవం శోభాయమానంగా జరిగింది. అదే విధంగా మండలంలోని ఆసుపాక గ్రామంలో కూడా శ్రీ సీతారామ చంద్ర స్వామి వార్ల శోభాయాత్ర కార్యక్రమాన్ని వైభవోపేతంగా జరిపారు.

# జై శ్రీరామ్ నినాదాలతో భారీ ర్యాలీ





**కారేపల్లి,జనవరి 22, ప్రభాతవార్త :**
అయోధ్యలో బాలరాముడి విగ్రహ ప్రతిష్ట సందర్భంగా సోమవారం కారేపల్లిలో హిందువులు శ్రీరాముడి జెండా చేతబట్టి వైభవంగా ర్యాలీ నిర్వహించారు. కారేపల్లి రైల్వే స్టేషన్ రోడ్డులోని శివాలయం వద్ద ప్రారంభమైన ర్యాలీ బస్టాండ్ సెంటర్ మీదుగా సినిమా సెంటర్, అంబేద్కర్‌సెంటర్, భరత్‌నగర్ కాలనీ, రైల్వే స్టేషన్ బజార్‌లలో నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు, పురుషులు చిన్న, పెద్ద తేడా లేకుండా కాషాయ జెండా చేతబట్టి శ్రీరామ నామాన్ని జపిస్తూ ర్యాలీ నిర్వహించారు. డీజేలతో నృత్యాలు చేసుకుంటూ రాలి ఆధ్యంతం కన్నుల పండుగగా కొనసాగింది. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ.... హింధువుల చికరకాల వాంఛయైన అయోధ్యలో రాముడి ఆలయ నిర్మాణం సహకారమైనందుకు ప్రతి ఒక్కరు సంతోషంగా ఉన్నారన్నారు. నేడు యావత్ దేవం పండుగల బాలరాముడి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని నర్విహించడం సంతోషకరమైన విషయమన్నారు. రాముడు నడయాడు నెలలో రాముడు విగ్రహ ప్రాణప్రతిష్ట అనంతరం దేశఖ్యాతి పెరుగుతుందని అన్నారు. విగ్రహ ప్రాణ ప్రతిష్ట జరిగిన అనంతరం అయోధ్య తీర్ద క్షేత్ర ట్రస్ట్ పంపిణీ చేసిన అక్షింతలను తలపై వేసుకొని రాముల వారిని భక్తిశ్రద్ధలతో వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు తురక నారాయణ, గ్రామస్తులు చిన్ని శ్రీనివాసరావు, సూర్యదేవర వెంకటేశ్వరరావు, ఎర్ర నర్సింహారావు, చౌడవరపు రమేష్, ఒరుగంటి రంగనాథ్, చిరునోముల రామారావు, తొగర రమేష్, పిల్లి వెంకటేశ్వర్లు, గూడెల్లి శ్రీనివాస్, గణితి నారాయణ, అనుమల రాజు, ఎర్ర మాధవ్, ఎర్ర సాయి ప్రవీణ్, గంగరబోయిన మురళి, పెర్ని వెంకటేశ్వర్లు, తురక రాంబాబు, నేదునూరి నరేష్, గడ్డం దిలీప్, తురక అనిల్, సంగు నాగయ్య, తురక రవి, పోతు వీరబాబు, సోమందుల నాగరారజు, దుప్పా నరేష్, పాంధారామ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పలు ఆలయాల్లో పూజలు... అన్నదానం





**కారేపల్లి, జనవరి 22, ప్రభాతవార్త :**
సింగరేని మండలంలో పలు గ్రామాల్లో అయోధ్యలో రామ మందిరం ప్రారంబోత్సవం సందర్భంగా సోమవారం సింగరేణి మండలంలోని పలు ప్రాంతాల్లో రామ భక్తులు స్వచ్చందంగా ముందుకు అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భిఖ్యాతండా గ్రామంలో బిచ్చనాయక్, మాదారం కొత్తతండా గ్రామంలో దారావత్ మంగీలాల్ ఆధ్వర్యంలో బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట అనంతరం అన్నదానం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....ప్రతి భారతీయుడు గర్వించదగ్గ విషయమని, 500ల సంవత్సరాల నాటి ప్రతి హిందూ కల బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్టతో నెరవేరిందని అన్నారు. ఒక పండుగ వాతావరణంలో ప్రతి హిందూ కుటుంబం ఈ కార్యక్రమాన్ని జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం అన్నప్రసాద వితరణ చేపట్టడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ అన్నప్రసాద వితరణలో విహెచ్‌పి కార్యకర్తలు, భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఆరు గ్యారంటీ పథకాలు : పువ్వాళ్ల



**కారేపల్లి,జనవరి 22, ప్రభాతవార్త :**
కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6గ్యారంటీ పతకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతాయని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాల దుర్గాప్రసాద్ సోమవారం పేర్కొన్నారు. సింగరేని మండలం మాదారం గ్రామంలో కాంగ్రెస్ నాయకులు కిలారి అప్పారావు ఇంట్లో తేనీటి విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 9సంవత్సరాల టీఆర్ఎస్ పార్టీ పాలనలో తెలంగాణ రాష్ట్రానికి లాభం ఏ మాత్రం చేకూరులేదని, అప్పుల రాష్ట్రంగా మార్చారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి శాఖల పనితీరును సమీక్షిస్తూ వాటి కనుగుణంగా అన్నివర్గాల ప్రజల ప్రయోజనం కోసం బడ్జెట్ రూపొందుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రకటించిన 2గ్యారంటీ పతకాలతో పాటు మిగతా వాటిని త్వరలోనే అమలు చేస్తామన్నారు. రైతులకు సంబంధించి రూ. 2లక్షలు రుణమాఫీ పై ప్రభుత్వం సమీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజా అవసరాలను ప్రతి కాంగ్రెస్ కార్యకర్త తెలుసుకొని వారి సమస్యలను పరిష్కరించే క్రమంలో పనిచేయాలని సూచించారు. గ్రామ కాంగ్రెస్ కమిటీలు చురుకుగా పనిచేస్తూ పార్టీ ఉన్నతికి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఇంటికి తేనిటీ విందుకు రమేష్, కారేపల్లి మండల కార్యదర్వి చంద్రప్రకాష్, వీరప్రతాప్, భీముడు, వినోద్, కె పాషా, రామ్మూర్తి, మాదారం సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కిలారి అప్పారావులు వచ్చారు. ఈ కార్యక్రమంలో కిలారి లక్ష్మీ, కుర్ర శ్రీనివాస్, కిలారి వెంకటేశ్వర్లు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీతారాముల పంచలోహ విగ్రహాలు వితరణ



**కారేపల్లి, జనవరి 22, ప్రభాతవార్త :**
ఉసిరికాయలపల్లి గ్రామ పంచాయితీ పరిధిలో గల నడుమూరు గ్రామంలో కొలువై ఉన్న శ్రీ ఆంజనేయస్వామి దేవాలయానికి అదే గ్రామానికి చెందిన తాండ్ర కార్తీక్ నవీన్ దంపతులు అయోధ్య రామ మందిరం ప్రారంబోత్సవం సందర్బంగా సుమారు రూ. 35వేలు విలువ గల సీతారామాంజనేయ స్వామి పంచ లోహ విగ్రహాలను వితరణగా సోమవారం అందజేశారు. 500ల సంవత్సర కాలం తర్వాత అయోధ్య రామ మందిరం నిర్మాణం జరిగిందని, రామ్‌లల్ల విగ్రహ ప్రతిష్ట అత్యంత ప్రతిష్టాత్మకమైనదని మారుమూల గ్రామాలలో శ్రీరామ నామ స్మరణతో మారుమ్రోగుతుందని, ఆ రాముడి ఆశీస్సులు ప్రజలపై ఉండి ప్రజలు సుఖశాంతులతో, ధన ధాన్యాలతో, భోగ భాగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. అనంతరం దేవస్థానం నందు సీతారాముల ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఉండం మోహన్‌రావు, కృష్ణవేణి, ఉండం విశ్వనాధం, స్వరూప, ఉండం కోటేష్, కవిత, ఈసాల శ్రీను, శృతి, కుంజ నాగేశ్వరరావు, కౌసల్య, యదలపల్లి నరేష్, కృష్ణవేణి, కుంజ అంజిత్, సంధ్య, ధమసలపూడి అశోక్, స్వరూప దంపతులు, సీతమ్మ, ఉండం జమున, తాండ్ర కమలమ్మ, సోనీ, భవాని, సంపత్, సాయి, విష్ణు, నవీన్, బాను, బాబు, సాధన్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




## బాధిత కుటుంబానికి కాంగ్రెస్‌నాయకుల పరామర్శ



*జిల్లా కారేపలి, జనవరి 22, ప్రభాతవార్త :*
సింగరేణి మండలం మంగళితండా గ్రామానికి చెందిన దారావత్ సూర్య ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాల దుర్గాప్రసాద్ సోమవారం పేర్కొన్నారు. మండల పరిధిలోని మంగళ్‌తండా గ్రామంలో సూర్య దశదినకర్మకు హాజరైన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాల దుర్గాప్రసాద్ కాంగ్రెస్ నేతలు హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ప్రభుత్వం ద్వారా రావాల్సిన సహాయాన్ని అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పగడాల మంజులమోహన్‌కృష్ణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తలారి చంద్రప్రకాస్, మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు మేదరి వీరప్రతాప్‌టోనీ, ఎస్టీ సెల్ అధ్యక్షులు గుగులోత్ భీముడు, మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు తాజుద్దీన్, జానీ, యువజన నాయకులు దరావత్ వినోద్, మంగళితండా రామ్మూర్తి, మాదారం కిలారి అప్పారావు, మంగళితండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తేజావత్ రఘు, పిల్లలమర్రి లక్ష్మణ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రవిద్యా వైజ్ఞానిక మహాసభలను జయప్రదం చేయండి

**కామేపల్లి, జనవరి 22 ప్రభాతవార్త:**
రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తున్న విద్యా వైజ్ఞానిక మహాసభలను జయప్రదం చేయాలని టీపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ వై.పద్మ, జిల్లా కార్యదర్శివి.శ్యాంసుందర్‌లు పిలుపునిచ్చారు.మహాసభలు విజయవంతం కోరుతూ కామేపల్లి మండలంలో సోమవారం ప్రచారం నిర్వహించారు.కొమ్మినేపల్లి పాఠశాల ఆవరణంలో ప్రచార పోస్టర్లను సోమవారం ఆవిష్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 11,12వ తేదీలలో ఖమ్మంలో జరిగే రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభలను జయప్రదం చేయాలని అన్నారు.అందరికి సమాన విద్య, సమాన అవకాశాలు, సమాజ చైతన్యం, విద్యారంగ సమస్యల పరిష్కారం వంటి అంశాలపై చైతన్యం తీసుకురావడానికి రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, కలెక్టర్, జిల్లా అధికారులు హాజరవుతారని తెలిపారు.ముఖ్యంగా వివిధ అంశాల మీద మాట్లాడటానికి బుగ్గరమేష్, అర గోపాల్, ఖాసీం, చందనా, చక్రవర్తి, ప్రసాద్, కోదండరాంరెడ్డి, నర్సింహారెడ్డిలు హజరవుతారని ఉపాధ్యాయులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం, పాఠశాల విద్యాసంచాలకులు ఏ.దేవసేనలు హాజరౌతారని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జి.విద్యాసాగర్,మండల ప్రధాన కార్యదర్శి మున్వర్, రత్నకిరణ్, సీతారామరెడ్డి, తులసి, వెంకటేష్, రవికిరణ్‌లు పాల్గొన్నారు.


## 29న గరిడేపల్లి లో ఎస్ఎంసీ కమిటీ ఎన్నికలు

**కామేపల్లి, జనవరి 22 ప్రభాతవార్త:**
గరిడేపల్లి పాఠశాలలో యాజమాన్య కమిటీ ఎస్ఎంసీ ఎన్నికలు ఈ నెల 29న జరుగుతాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుడిపూడి శ్రీనివాసరావు సోమవారం తెలిపారు. నోటిఫికేషన్‌ను 20న పంచాయితీ ఆఫీసులో నోటీసు బోర్డులో ప్రదర్శించారు.పాఠశాలలోని విద్యార్థుల తల్లి లేదా తండ్రి లేదా సంరక్షకుడు ఓటరుగా అర్హులు.29న ఉదయం 7గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు ఎన్నికలు జరుగుతాయి.అదే రోజు మధ్యాహ్నం 2గంటల నుండి చైర్మన్, వైస్ చైర్మన్, కో ఆప్షన్ సభ్యులు ఎన్నిక జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ , సెక్రటరీ మాలోత్ రాజకుమార్, ఉపాధ్యాయులు జరుపుల దేవాసింగ్, సుంకు నాగిరెడ్డి, అంగన్వాడీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ పారాయణంలో పాల్గొని రామనామ జపం చేసిన భక్తులు









*కల్లూరు, జనవరి 22, ప్రభాతవార్త*

మండల పరిధిలోని రామకృష్ణాపురంలో అయోధ్య రామాలయ జీవ ప్రతిష్ఠ సందర్భంగా శ్రీ శ్రీ నవదుర్గ అమ్మవారి గుడి ఆవరణలో చంద్రుపట్ల జగన్మోహన్‌రెడ్డి, కూరపాటి వెంకట రాజు ఏర్పాటు పూజా కార్యక్రమంలో శ్రీరాముని పారాయణంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రామనామం జపం చేస్తూ భక్తి శ్రద్ధలతో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంతా కలిసి ఏర్పాటు చేసిన అన్న ప్రసాద కార్యక్రమాన్ని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గుగులోతు శాఖ, యద్దనపూడి నాగేశ్వరులు, సూరపురెడ్డి నరసింహారెడ్డి, మిట్టపల్లి జగదీష్, గుమ్మడి రామారావు, భరత్ మంజ, గుగులోతు కృష్ణ, మాలోతు కృష్ణ, గుగులోత్ నంద, జి. కుమారి, జి. విజయ, జి. సత్యవతి, మారుతి సీతారావమ్మ, గుగులోతు సరోజిని, గుగులోత్ సైదా, మేడరాజు జ్యోతి, నాగమణి, సుకన్య, జి. భాష, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాల్లో మారుమ్రోగిన రామనామం

*సత్తుపల్లి, జనవరి 22, ప్రభాతవార్త:*

భారతదేశ ప్రజలు 500 ఏళ్లనాటి కోరిక సోమవారం అయోధ్యలో బాలరాముని ప్రాణ ప్రతిష్ట భారత ప్రధాని నరేంద్రమోడీ చేతుల మీదుగా వేద పండితుల మంత్రోశ్ఛరణల నడుమ 12.29 నిమిషాలకు ఈ బృహోత్తర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని అయోధ్య నగరంలో అయోధ్య రాముడి నూతన మందిరాన్ని నిర్మించి ప్రాణ ప్రతిష్ట సమయం గత కొన్ని రోజుల నుండి ప్రచారం చేయడంతో దేశ ప్రజలందరూ కూడా ఈ రోజు కోసం ఎదురు చూస్తూ సరిగ్గా ప్రధాని బాలరాముడి ప్రాణ ప్రతిష్ట సందర్భంగా ప్రజలందరూ టీవీలలో ఈ కార్యమాన్ని తిలకించి ఆ నందాన్ని వ్యక్తం చేశారు. సత్తుపల్లి నియోజకవర్గంలోని రామాలాయాల్లో ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేసి జై శ్రీరామ్... జై జై శ్రీరామ్ అనే నినాదాలతో ఆలయాలు మారుమ్రోగిపోయాయి. అనంతరం పలు





ఆలయాల కమిటీల ఆధ్వర్యంలో మహ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ నియోజకవర్గంలోని సత్తుపల్లి మండలంలోని కిష్టారం గ్రామంలో వేంచేసి ఉన్న రామాలయంలో డా. దయానంద్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ పూజా కార్యక్రమాల్లో కొత్తగూడెం సింగరేణి ఏఐటియుసి జనరల్ సెక్రటరీన నరకుళ్ల అప్పారావు, ఉప సర్పంచ్ కొలపనేని ధనుంజయ్‌ల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పెనుబల్లి మండలం పాత కుప్పెనగుంట్ల,కల్లూరు మండలం రామకృష్ణాపురంలో మరియు యజ్ఞ నారాయణపురం, గనియా తండా, వేంసూరు మండలం అడిసర్లపాడు, చౌడారం, తల్లాడ మండలంలోని పలు గ్రామాల్లో అయోధ్య రామాలయ ప్రతిష్ఠ సందర్భంగా ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి, దయానంద్ ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులతో పాటు తెలుగేదేశంపార్టీ నాయకులు, బొంతు విజయ లక్ష్మీ, శ్రీదేవి, సరోజిని, సుగుణ , సత్యవతి, రాణిరుద్రమదేవి, నీరజ తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లిలో కాంగ్రెస్ నిరసన ర్యాలీ

## రాహుల్‌గాంధీపై బీజేపీ గుండాల దాడిని ఖండించండి

*సత్తుపల్లి, జనవరి 22, ప్రభాతవార్త:*

ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ ఈనెల 14వ తేదీ నుండి మణిపూర్‌లో ప్రారంబించిన భారత్ జోడో న్యాయ యాత్ర ఈనెల 14న మణిపూర్‌లో ప్రారంభమై నాగాల్యాండ్ , అరుణాచల్ ప్రదేశ్‌లో దిగ్విజయంగా ముగించుకొని అస్సాంలో ప్రవేశించిన రాహుల్ గాంధీ జోడో యాత్ర కాన్వాయిపూ బీజేపీ గుండాలు దాడి చేయడాన్ని నిరసిస్తూ

సత్తుపల్లిలో సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కొవ్వొత్తులతో నిరసన చేపట్టారు. సత్తుపల్లి కాంగ్రెస్‌పార్టీ ఆఫీస్ నుండి బస్టాండ్ సెంటర్ వరకు డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ నియోజకవర్గం వ్యాప్తంగా హాజరై కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హాజరై పెద్ద ఎత్తున హాజరై క్యాండిల్ ర్యాలీలతో నిరసన వ్యక్తం చేశారు. బీఆర్ అంబేద్కర్ ఎమ్మెల్యే డా. రాఘమయి పూల మాలలు వేసి నివాళులు





అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ భారత దేశ ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని భారత జోడో న్యాయ యాత్ర శాంతి యుతంగా నిర్వహిస్తున్న ఏఐసిసి అగ్ర నేత రాహుల్ గాంధీపై అస్సాంలోని సోనిత్‌పూర్ జిల్లాలో బీజేపీ గుండాలు చేసిన దాడి ప్రజా స్వామ్యంపై జరిగిన దాడి అని, దీన్ని ప్రజా స్వామ్య వాధులంతా తీవ్రంగా ఖండించాలని పిలుపునిచ్చారు. రాహుల్ గాంధీ తలపెట్టిన భారత జోడో న్యాయ యాత్రకు ప్రజల నుండి అనూహ్య స్పందన రావడాన్ని చూసి బీజేపీ కార్యకర్తలు తట్టుకోలేక ఈ దాడికి పాల్పడ్డారని, ప్రజా స్వామ్య వ్యవస్థలో ఇలాంటి దాడులను తిప్పి కొట్టే రోజులు దగ్గర పడ్డాయని ఎమ్మెల్యే రాఘమయి పేర్కొన్నారు. నిరసన కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి, సొసైటీ ఉపాధ్యక్షులు గాదె చెన్నారావు,కొత్తగూడెం సింగరేణి ఏఐటియుసి జనరల్ సెక్రటరీన నరకుళ్ల అప్పారావు, కౌన్సిలర్లు గ్రాండ్ మౌలాలి, దూదిపాల రాంబాబు, మందపాటి పద్మజ్యోతి,కాంగ్రెస్ నాయకులు చల్లగుల్ల నర్సింహారావు, కొత్తూరు ప్రభాకర్‌రావు,గోలి ఉషారాణి శ్రీనివాసరెడ్డి, దొడ్డా ప్రసాద్, ఇమ్మడి ప్రసాద్, బత్తుల భరత్, కమల్ పాషా మరియు సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని తల్లాడ, కల్లూరు, పెనుబల్లి, వేంసూరు, సత్తుపల్లి మండలాల నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హాజరై ఈ కొవ్వొత్తుల నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పాఠశాల స్థాయి పదజాలాభివృద్ధి, నాటక పోటీలు

*తల్లాడ, జనవరి 22, ప్రభాతవార్త*

జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన పాఠశాల స్థాయి నాటక పోటీలు, స్పెల్ విజర్డ్ పోటీలలో మండల పరిధిలోని జెట్పిఎస్ఎస్ అన్నారుగూడెం పాఠశాల విద్యార్థులు పాల్గొని అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు. ఈ కార్యక్రమ నిర్వహణలో పాఠశాలలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొని



కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి హెచ్ఎం మాదినేని నరసింహారావు, ఇంగ్లీష్ ఉపాధ్యాయులు బి.శారదా దేవి, డి. రత్నకుమారి, ఎంఎం. రాజకు మారి, పులి వెంకటేశ్వర్లు, వై. సుచరిత, జిఎస్. మురళి కృష్ణ పాల్గొన్నారు.




# ఆసుపత్రి భవన నిర్మాణ పనులను పరిశీలించిన డీఈ



*పెనుబల్లి, జనవరి 22, ప్రభాతవార్త*

ప్రభుత్వ ఆసుపత్రి నూతన భవన నిర్మాణ పనులను సోమవారం డిప్యూటి ఇంజనీర్ పి. వెంకటేశ్వర్లు పరిశీలించారు. రూ. 6 కోట్లతో నిర్మిస్తున్న నూతన భవన నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్మించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. బిల్డింగ్ నిర్మాణ స్థాయిని బట్టి మూడు అంచెల నిర్మాణంపై ఆయా స్థాయి అధికారుల నిర్మాణపు పనులు చేపట్టే నాణ్యత ప్రమాణాలను పరిశీలిస్తారన్నారు. బేస్‌మట్టం, స్లాబ్ లెవెల్, ఫినిషింగ్ వర్క్‌లు పరిశీలనలో ఉంటాయని పేర్కొన్నారు. బిల్డింగ్ నిర్మాణం పూర్తైన తరువాత రెండు సంవత్సరాల పాటు కాంట్రాక్టర్ పర్యవేక్షణలో ఉంటుందన్నారు. నిర్మాణపు పనుల్లో ఎటువంటి లోటు పాట్లు లేకుండా తమ శాఖ ఆధ్వర్యంలో పూర్తి స్థాయి పర్యవేక్షణ ఉంటుందని ఆయన తెలిపారు.

## అభయాంజనేయస్వామి విగ్రహ శంకుస్థాపన



*కల్లూరు, జనవరి 22, ప్రభాతవార్త*

అయోధ్య రామ మందిరం బాల రాముని విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా కల్లూరు మండలంలో పలు గ్రామాల్లో ఏర్పాటు చేసినటువంటి అన్నదాన కార్యక్రమాలను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రామనగర్ కాలనీలో శ్రీ అభయాంజనేయస్వామి విగ్రహ శంకుస్థాపన కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా షేక్ పాషా కుమారుడు షేక్ జమీల్ వివాహ రిసెప్షన్‌కు హాజరై కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## శ్రీరామ నామస్మరణతో మారుమ్రోగిన ఆలయ ప్రాంగణం



*కల్లూరు, జనవరి 22, ప్రభాతవార్త*

కిష్టయ్య బంజర గ్రామపంచాయితీ పరిధిలో విశ్వబ్రాహ్మణ కాలనీలో శ్రీ మద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో అయోధ్య శ్రీరాముని జీవ ప్రతిష్ఠ సందర్భంగా వేద మంత్రాలతో, మేళతాళాలతో అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం నిర్వహించి, శ్రీరామ నామ స్మరణతో గ్రామం మారుమోగేలా నామ స్మరణ చేస్తూ, అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కంభంపాటి నరసింహాచారి కుటుంబ సభ్యులు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు తూముల శ్రీనివాసాచారి, ఆలయ ప్రధాన కార్యదర్శి పోలోజు గోపాచారి, కమిటి సభ్యులు కంభంపాటి నరసింహాచారి, పోలోజు సుధాకరాచారి, విశ్వనాధుని నరసింహాచారి, పోలోజు వెంకట సత్యనారాయణ, శంకర రమేష్, పి. శ్రీకాంతచారి, సత్యనారాయణ చారి, రామడుగు శ్రీనివాస చారి, ముచ్చర్ల వేణు మాధవాచారి, పులికొండ జనార్ధన చారి, సత్తెనపల్లి కృష్ణమాచారి, ముచ్చర్ల ప్రసాద్, ఆలయ ప్రధాన అర్చకులు శివ నాగచారి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నేలకొండపల్లిలో అయోధ్య ప్రతిష్టాపన వేడుకలు

### -రామనామ స్వరాల నినాధాలతో
### అంతా రామమయం

*నేలకొండపల్లి, జనవరి 22 (ప్రభాతవార్త):* అయోధ్యలో భవ్య రామమందిరం నందు బాల రాముడి విగ్రహం ప్రతిష్టాపనను పురస్కరించుకుని సోమవారం నేలకొండపల్లి నందు భక్తులు ప్రతిష్టా మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రామభక్తుల భక్తి భావంతో గ్రామం అంతా రామమయంగా మారింది. గ్రామంలో రాములోరి ప ఒడుగ వాతావరణం నెలకొంది. ఎక్కడ చూసినా కాషాయ జండాలు, శ్రీరాముడు, సీతారామ, లక్ష్మణ, ఆంజనేయస్వామి చిత్రములతో ఉన్న జండాలను రామభక్తులు ఇళ్ళు, వాహనాల పై ఎగురవేసారు. జై శ్రీరామ్, జైజై శ్రీరామ్ అంటూ భక్తులు, యువకులు నినాధాలు చేస్తూ గ్రామ వీధులలో మోటార్ సైకిళ్ళ ర్యాలీ నిర్వహించారు. ఇక్కడి







భక్తరామదాను ధ్యాన మందిరం నందు రామభక్తులు రామదాసు కీర్తనలు, హనుమాన్ చాలీసాలను భక్తి భావంతో పఠించారు. స్థానిక పిఎస్సార్ సెంటర్ నందు కొంత మంది స్థానిక ప్రముఖులు అయోధ్యలో జరుగుతున్న బాలరాముడి విగ్రహ ప్రతిష్టాపన వేడుకల మహోత్సవంను భక్తులు తిలకించేందుకు ఎల్ఇడి స్క్రీన్‌లను ఏర్పాటు చేసారు. స్థానిక బ్రిక్స్ యాజమాని కొర్లకుంట కిరణ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీరామ ప్రసాదంగా పులిహోరను నేలకొండపల్లి ఎస్సై బి.సతీష్ భక్తులకు పంపిణీ చేసారు. అలాగే, స్థానిక ప్రముఖ వ్యాపారి



రాయపూడి శ్రీనివాసరావు, ఉషారాణి దంపతులు

తమ నివాసం వద్ద భక్తులకు పులిహోర పంపిణీ చేసారు. అయోధ్యలో జరుగుతున్న బాలరాముడి విగ్రహం ప్రతిష్టాపన కార్యక్రమం తమ గ్రామం లోనే జరుగుతున్నదనే భక్తి భావంతో భక్తులు అత్యంత ఆనందోత్సవాలతో వేడుకలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో కొర్లగూడెం ఎంపిటిసి మెంబర్ రేగూరి వాసవి, రామ భక్తులు, యువకులు షరాబు పవన్‌కుమార్, అనుమాల బ్రహ్మం, ఈగ అనీల్‌కుమార్, గెల్లా మహేష్, అప్పన ధనుంజయరావు, రేగూరి హనుమంతరావు, అప్పన కార్తీక్, డివిఎల్, కొత్త రాణి, కొత్త కరుణ, వంగవీటి నాగేశ్వరరావు, అయ్యప్ప శ్రీను, గొలును రవి, కొండా కనకప్రసాదు, శ్రీను, కొమ్మూరి నరేష్, సత్యనారాయణ, రాయపూడి శ్రీనివాసరావు, యలమంద, సిరికొండ రమేష్, వెంకటేష్, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే, మండలం లోని అన్ని గ్రామాలోని రామాలయాలలో అయోధ్య బాలరాముడి ప్రతిష్టాపన మహోత్సవం వేడుకలు భక్తులు ఘనంగా నిర్వహించారు.

# దర్జాగా ప్రభుత్వ భూమి కబ్జా

**ప్రభుత్వ భూమికి పాస్ బుక్‌లు మంజూరు**
**చర్చనీయాంశంగా ప్రభుత్వ భూమి ఆక్రమణ**
**రూ. కోట్లు విలువ చేసే భూమిని కాజేసేందుకు సిద్ధమైన అక్రమార్కులు**

*ముదిగొండ,జనవరి 22, (ప్రభాతవార్త) :* నీ పట్టా భూమి పక్కన ప్రభుత్వ భూమి ఉన్నదా...? నాకు చెప్పేయ్ రిజిస్ట్రేషన్ చేయించే బాధ్యత నాది, తహశీల్దార్ కార్యాలయంలో మనం ఏది చేస్తే అది, ఎంత చెప్తె అంత మండలంలో మనల్ని ఆపేదెవ్వరు...? మనకి అడ్డువచ్చేది ఎవ్వరూ...? అధికారులకు ముడుపులు అందిస్తే చాలు మన పని ఏదైనా ఇలా చేపిస్తా అంటూ ప్రభుత్వ భూమి కనిపిస్తే చాలు అంగట్లోనే మింగేసే అక్రమార్కులు, ఆగడాలకు అడ్డుఅదుపు లేకుండా పోతున్నాయి. మండల కేంద్రమైన ముదిగొండ రెవిన్యూ పరిధిలోని తహశీల్దార్ కార్యాలయానికి కూత వేట దూరంలో ఉన్న రూ. కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూమిపై అక్రమార్కుల కన్నుపడింది. ముదిగొండ రెవిన్యూ సర్వే నెంబరు 50, 49మధ్యలో గల ప్రభుత్వ భూమి సుమారు ఎకరం ఉండే భూమిని కాజేసేందుకు కుట్ర పన్ని ప్రభుత్వ భూమి పక్కనున్న పట్టాదారుడు రైతుకు దళారి సలహాలు, సూచనలతో పకడ్బందీగా అనుమానాలకు తావు లేకుండా సుమారు ఎకరం ప్రభుత్వం భూమిని దర్జాగా వ్యవసాయ భూమిగా పాసుబుక్ మంజూరు చేయించుకున్నారు. అదే కాకుండా న్యూలక్ష్మీపురం గ్రామంలోని ఖమ్మం వెళ్ళే ప్రధాన రహదారి పక్కనే ఉన్న సబ్ స్టేషన్లు, నర్సరీ అనుకొని ఉన్న సువర్ణాపురం రెవిన్యూలోని ప్రభుత్వ భూమిని కూడా ఈ దళారీనే ఆక్రమించుకునట్లు మండలంలో విమర్శలు వినిపిస్తున్నాయి.

**- వెలుగులోకి వచ్చింది ఇలా....**

పట్టాదారుడు 50వ సర్వే నెంబర్లు తన 2ఎకరాల 30కుంటలు భూమి ఉండగా పక్కనే ఉన్న ప్రభుత్వ భూమిని ఎకరం కలుపుకొని 3ఎకరాల 30కుంటలకు పాసుబుక్ మంజూరు చేయించుకున్నారు. దీంతో అట్టి భూమి ముదిగొండకు చెందిన ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారానికి విక్రయించగా లేఅవుట్ (నాలా) సుడా పర్మిషన్‌కు అసలు భూమిని 2:30కుంటలనే మాత్రమే చూపిస్తూ అనుమతి





కోసం ధరఖాస్తు చేసుకోవడం పలువురిని ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ప్రభుత్వ పర్మిషన్‌కు అసలు భూమిని (2:30)కుంటలు చూపిస్తూ విక్రయించిన వ్యక్తికి మాత్రం పాసుబుక్‌లో 3ఎకరాల 30కుంటలు భూమిని చూపిస్తూ విక్రయించినట్లు తెలిసింది. ఈ విషయంలోనే ఇద్దరు మధ్య తలెత్తిన వివాదంతోనే ప్రభుత్వ భూమి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకునే విషయం బట్టబయలైంది. ఈ ఇద్దరు మధ్య తలెత్తిన ఈ భూమి వివాదం చివరికి కోర్టు దాకా వెళ్ళింది. కోర్టులో నడుస్తుండగానే పట్టాదారుడు తహశీల్దార్ కార్యాలయంలో స్లాట్ రిజిస్ట్రేషన్ దళారీగా (బ్రోకర్)గా చలామణి అవుతూ కార్యాలయాన్ని తన అత్తారిల్లుగా మలుచుకొని కొన్ని సంవత్సరాలుగా ఆక్రమంగా, సక్రమంగా రిజిస్ట్రేషన్‌లు చేస్తూ రూ. కోట్లు వెనకేసుకున్నా దళారికే ఆ భూమిని విక్రయించినట్లు తెలిసింది. ఆ భూమిని ఆ దళారి 2,3కుంటలు లెక్క రిజిస్ట్రేషన్‌లు చేస్తూ అమాయక ప్రజలను మోసగిస్తూ ప్రభుత్వ భూమిని సైతం అంటగడుతున్నాడని స్థానికులు వాపోయారు. గతంలోనే మండలంలో 5కుంటల కంటే తక్కువగా ఉంటే రిజిస్ట్రేషన్ చేయొద్దని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ ఆదేశాలు ఇచ్చినా కలెక్టర్ ఆదేశాలను బేఖాతర్ చేసి గత రెవిన్యూ అధికారులు, ఈ దళారీ దగ్గర ముడుపులు అందుకొని 5కుంటలలోపు భూమిఇక కూడా రిజిస్ట్రేషన్ చేయించినట్లు మండలంలో ఆరోపణలున్నాయి.

**- పాత్రికేయుల దృష్టికి భూమి....**

ఆక్రమణ విషయం మండలంలోని పాత్రికేయులకు ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైందని విషయం తెలియడంతో మండల తహశీల్దార్ వై రామారావు దృష్టికి తీసుకెళ్ళగా సర్వే చేపట్టి ప్రభుత్వ భూమిని గుర్తించాలని పాత్రికేయుల కోరగా వెంటనే స్పందించిన తహశీల్దార్ తన సిబ్బందిని ముదిగొండ రెవిన్యూ సర్వే నెంబరు 50,49మధ్యలో గల ప్రభుత్వ భూమిని సర్వే చేయాలని ఆదేశించారు. దీంతో పాత్రికేయులతో కలిసి రెవిన్యూ సిబ్బంది క్షేత్రస్థాయిలో భూమి వద్దకు సర్వేకి వెళ్ళగా అక్కడ ఉన్న ఆ దళారీ సర్వే చేయడానికి మీరెవరు... ఇక్కడికి ఎందుకు వచ్చారు. సర్వే ఎక్కడ చేయాలో..? నేను చెబుతా అక్కడే చేయాలంటూ అధికారులపై పాత్రికేయులు చూస్తుండగానే బెదిరింపులకు పాల్పడి భయాందోళనకు గురి చేశారు.

**- 35కుంటలు ప్రభుత్వ భూమి ఉంది...**

ముదిగొండ రెవిన్యూ సర్వే 50,49మధ్య భూమిలో సర్వేయర్ సర్వే నిర్వహించగా అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్న భూమిలో ప్రభుత్వ భూమి 35కుంటలు ఉన్నట్లు సర్వేయర్ పేర్కొన్నారు. సర్వే నిర్వహించే సర్వే నివేదికను మండల తహశీల్దార్ ఎర్రపాటి రామారావుకు అందజేసినట్లు సర్వేయర్ ఉమామహేష్ చెప్పారు. ఈ ప్రభుత్వ భూమిని రెవిన్యూ అధికారులు ఇప్పటికైనా గుర్తించి హద్దులు ఏర్పాటు చేసి కబ్జాదారుల చెరలో ఉన్న ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని కబ్జాదారులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**- భూమిని పరిశీలించి చర్యలు తీసుకుంటాం... : తహశీల్దార్ రామారావు**

ముదిగొండ రెవిన్యూ సర్వే నెంబర్ 50,49లో ఉన్న ప్రభుత్వ భూమిని పరిశీలిస్తాం. కబ్జా నుండి స్వాధీనం చేసుకొని హద్దులు ఏర్పాటు చేస్తాం. అక్రమణ దారులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం.




## పాతకొత్తూరులో మంత్రి తుమ్మలకు సన్మానం



*నేలకొండపల్లి, జనవరి 22 (ప్రభాతవార్త):* రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం పాతకొత్తూరు గ్రామంలోని నేలకొండపల్లి మండల సిపిఐ కార్యదర్శి కర్నాటి భానుప్రసాదు స్వగృహంను సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు మండల సిపిఐ కార్యదర్శి కర్నాటి భానుప్రసాదు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. మండల సిపిఐ కార్యదర్శి కర్నాటి భానుప్రసాదు ఆరోగ్య పరిస్థితిని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కొత్తకొత్తూరు గ్రామ సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ, మండల కాంగ్రెస్ నాయకులు వెన్నపూసల సీతారాములు, మైసా శంకర్, కడియాల నరేష్, గుడిపాటి ముక్కంటి, వేగినాటి లక్ష్మీనర్సయ్య, కొమ్మూరి నరేష్, మండల సిపిఐ నాయకులు మారిశెట్టి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్‌గాంధీ యాత్రను అడ్డుకుంటే సహించేది లేదు

*నేలకొండపల్లి, జనవరి 22 (ప్రభాతవార్త):* ఏఐసిసి జాతీయ నాయకుడు రాహుల్‌గాంధీ చేపట్టిన పాదయాత్రను అడ్డుకుంటే సహించేది లేదని యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ హెచ్చరించారు. సోమవారం నేలకొండపల్లిలో స్థానిక విలేకరులతో జెర్రిపోతుల అంజనీ మాట్లాడుతూ రాహుల్‌గాంధీ చేస్తున్న పాదయాత్రకు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుండటంతో ఓర్వలేక కొంతమంది బిజెపి నాయకులు అడ్డుకుంటున్నారని ఆయన ఆరోపించారు. ఎవ్వరెన్ని అడ్డంకులు కల్పించినా రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ యాత్ర విజయవంతంగా పూర్తి చేస్తారని ఆయన తెలిపారు.

## ఎమ్మార్పీ ధరలకే ఎరువులను విక్రయించాలి
### ఏడిఏ ఎస్.విజయచంద్ర వెల్లడి



*నేలకొండపల్లి, జనవరి 22 (ప్రభాతవార్త):* రైతులకు ఎరువులను ఎమ్మార్పీ ధరలకే ఎరువుల దుకాణాదారులు విక్రయించాలని, లేనియెడల కఠిన చర్యలు చేపడతామని కూసుమంచి ఏడిఏ ఎస్.విజయచంద్ర వెల్లడించారు. సోమవారం మంగాపురంతండా లోని శ్రీతిరుమల ఫెర్టిలైజర్స్, శ్రీరామ ఫెర్టిలైజర్స్ దుకాణాలు, రాజారామ్‌పేట, నాచేపల్లి పిఏసిఎస్‌ల పరిధిలోని మంగాపురతండా, ముజ్జుగూడెం సబ్‌సెంటర్‌లను, రాజేశ్వరపురం పిఏసిఎస్‌ల గోడౌన్‌లను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఫెర్టిలైజర్ ఇన్వెంటరీ వెరిఫికేషన్ సిస్టం క్రింద ఆయా దుకాణాలను, కేంద్రాలను ఆయన తనిఖీ చేసారు. ఆయా దుకాణాలు కేంద్రాలలో రైతులకు విక్రయిస్తున్న ఎరువులు, పురుగు మందుల స్టాక్ వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. రికార్డులను ఆయన స్వయంగా పరిశీలించి పలు ఆదేశాలు ఇచ్చారు. ఎరువులు, పురుగు మందులను కొనుగోలు చేసిన రైతులకు తప్పని సరిగా రసీదులు ఇవ్వాలని ఆయన చెప్పారు. రైతు నుంచి సంతకం తీసుకుని ఈపాస్ మెషిన్ నందు ఆధార్‌కార్డు నెంబర్ టైప్ చేయాలని, బిల్లు పుస్తకాలు, స్టాక్ రిజిస్టర్, భౌతిక నిల్వలు సమానంగాఉండాలన్నారు. లేని యెడల చర్యలు తప్పవని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల వ్యవసాయ అధికారిణి దేశబోయిన అరుణకుమారి, ఏఇవోలు పాల్గొన్నారు.

# జిల్లా, బ్లాకుల అభివృద్ధికి కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలి

- గణతంత్ర వేడుకలకు 24వ తేదీలోగా పనులు పూర్తిచేయాలి
- ఈ నెల 25న దిశా కమిటీ సమావేశం
- జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల




కొత్తగూడెం, జనవరి 22 – ప్రభాతవార్త: జిల్లా, బ్లాకుల అభివృద్ధికి కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల అన్నారు. సోమవారం ఐడీవోసీ కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా, బ్లాకుల అభివృద్ధికి సంబంధించిన ప్రణాళికలు రూపకల్పన, గణతంత్ర దినోత్సవ వేడుకలు, దిశా కమిటీ సమావేశం తదితర అంశాలపై అన్ని శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తహసీల్దార్లు, ఎంపీడీవోలతో సమీక్షించారు. 15వ ఆర్థిక సంఘం నిధులు మంజూరుకు స్థానిక సంస్థలు కార్యాచరణ ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. 29 అంశాలపై జిల్లా బానయంకు నివేదికలు తయారు చేయాల్సి ఉన్నట్లు చెప్పారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పన, మహిళా సాధికారత, సామాజిక న్యాయం, అందరికీ ఆరోగ్యం, పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహణ తదితర అంశాలపై ప్రణాళికలు రూపొందించాలని చెప్పారు. కార్యాచరణ ప్రణాళికలు రూపకల్పనలో గ్రామాల్లో అభివృద్ధికి అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు ఈ ప్రణాళికలు దోహదం కావాలని అన్నారు. ఈ నెల 24వ తేదీ లోగా గణతంత్ర దినోత్సవానికి సంబంధించిన పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. వేడుకలు నిర్వహణపై నిర్వహించిన సమావేశంలో అధికారులకు పనులు అప్పగించినట్లు చెప్పారు. అసెట్స్ పంపిణీపై సంక్షేమశాఖల అధికారులు నివేదికలు డీఆర్డీవో కార్యాలయంలో అందజేయాలని అన్నారు. ఈ నెల 25వ తేదీన ఉదయం 10 గంటలకు ఐడీవోసీ సమావేశ మందిరంలో దిశా



కమిటీ సమావేశం జరగనుందని అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూధన్‌రాజు, డీఆర్వో రవీంద్రనాథ్, ఏఎస్పీ విజయబాబు, జెడ్పీ డిప్యూటీ సీఈవో నాగలక్ష్మి, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల

కొత్తగూడెం, జనవరి 22 – ప్రభాతవార్త: ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీవోసీ కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ



ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల సమస్యల నుంచి ధరఖాస్తులు స్వీకరించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు. సీఎం నిర్వహిస్తున్న ప్రజావాణికి మన జిల్లా నుంచి 144 ధరఖాస్తులు వచ్చినట్లు కలెక్టర్ చెప్పారు. ధరఖాస్తు దారులకు నోటీసు జారీ చేయాలని అన్నారు. ఆ నోటీసులో ఏడు రోజుల్లోగా జారీ చేసిన నోటీసు ఆధారంగా క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి నివేదికలు అందజేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మధు సూధన్‌రాజు, డీఆర్వో రవీంద్రనాథ్, అన్ని శాఖల జిల్లాఅధికారులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్‌డే దరఖాస్తులపై తక్షణ చర్యలు తీసుకోవాలి

అధికారులకు అదనపు కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశాలు

ఖమ్మం, జనవరి 22, ప్రభాతవార్త: అర్జీదారుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి సత్యప్రసాద్ జిల్లా అధికారులకు సోమవారం సూచించారు. నూతన కలెక్టరేట్ సమావేశ మందిరం గ్రీవెన్స్ డేలో అర్జీదారుల నుండి ధరఖాస్తును ఆయన స్వీకరించారు. ఈ సందర్భంగా అర్జీదారులు సమర్పించిన ధరఖాస్తులను సంబంధిత శాఖ అధికారులకు తగు చర్యలకై ఎండార్స్ చేశారు. మద్దెల సంఘవి తన ఇద్దరు ఆడపిల్లలు పుట్టిన నాటి నుండి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారని వారికి మెరుగైన వైద్య చికిత్సలు అందించి ఆదుకోవాలని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం జిల్లా సంక్షేమ అధికారి, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి పర్యవేక్షకులకు సూచించారు. వైరా మండలం సిరిపురం




గ్రామానికి చెందిన తడికమల్ల స్వర్ణలత తన భర్త ఆరోగ్యశ్రీలో నెట్‌వర్క్ మిత్రగా పనిచేస్తూ మార్చి 2021లో అనారోగ్యంతో మరణించారని, తనకు ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారని వారి పోషణ చదువులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనడం జరుగుచున్నదని తన భర్తకు సంబంధించిన ఉద్యోగం ఆరోగ్యశ్రీలో తనకు అవకాశం కల్పించగలరని సమర్పించిన ధరఖాస్తును తగు చర్య నిమిత్తం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి సూచించారు. నేలకొండపల్లి మండలం రాజేశ్వరపురంకు చెందిన దండా మురళి, బేబి ప్రసూనలు రాజేశ్వరపురం రెవిన్యూ సర్వే నెం. 465లో తమ పొలంలో మిరప పంట సాగు చేసి జీవనం సాగించటం జరుగుతుందని, అదే సర్వే నెంలో 2022న అరుణాచల శివ రైస్ మిల్లు, ఫుడ్ ఇండస్ట్రీస్ నిర్మాణం చేయడం వల్లన పొల్యూషన్‌తో మిల్లు నుండి వెలువడే డస్ట్, బూడిద, నీరు వలన పంట పొలంపై పడి పంట తీవ్ర నష్టం జరుగుతుందని, ఇట్టి విషయమై వారికి తెలియజేయగా, ఏలాంటి చర్యలు తీసుకోవడం లేదని తమకు న్యాయం చేయగలరని సమర్పించిన ధరఖాస్తును తగు చర్య నిమిత్తం తహశీల్దార్‌కు సూచించారు.

– గ్రీవెన్స్ డేలో జిల్లా పరిషత్.... సీఈవో వివి అప్పారావు, బీసీ వెల్ఫేర్ అధికారి జ్యోతి, డీసీవో విజయకుమారి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా॥ బి మాలతి, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి సూపరింటెండెంట్ డా॥ బి వెంకటేశ్వర్లు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి విద్యాచందన, డీపీవో హరికిషన్, వివిధ శాఖల జిల్లా అధికారులు ఉన్నారు.

## అయోధ్యరాముని ప్రాణప్రతిష్ఠ సందర్భంగా పర్ణశాలలో ప్రత్యేక పూజలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త: అయోధ్యలోని శ్రీరామల్లా ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో సోమవారం ప్రత్యేక



పూజలు నిర్వహించారు. పర్ణశాల శ్రీసీతా రామచం ద్రస్వామి వారి దేవాలయంలో స్వామి వారికి సహస్ర నామార్చన, రామ రక్షణ స్తోత్రం, విష్ణు సహస్ర నామార్చన పారాయణ, విశేష ప్రసాద నివేదన, భక్తులకు వితరణ, సాయంకాలం దేవాలయం చుట్టూ దీపారాధన, తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

–దుమ్ముగూడెం ఆత్మారామచంద్రస్వామి వారి దేవాలయంలో

అయోధ్యలోని బలరాముని ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న శ్రీఆత్మారామచంద్రస్వామి వారి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలువురు భక్తులు ఆత్మారాముడిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ గోర్సా అశోక్, పలువురు ట్రస్ట్ బోర్డు మెంబర్‌లు, భక్తులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్య సేవలో వీ.హెచ్

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త: భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి వారిని సోమవారం మాజీ పీసీసీ ప్రెసిడెంట్, మాజీ ఎంపీ వీ.హనుమంతరావు దర్శించుకున్నారు. ఈయ నకు దేవస్థానం అధికారులు మర్యాద పూర్వకంగా స్వాగతం పలికి అంతరా



లయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిం పజేశారు. అనంతరం దేవస్థాన ఆవరణలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసాద వితరణ గావించారు. వీ.హెచ్.రావు వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సరెళ్ళ నరేష్, నాయకులు అడబాల వెంకటేశ్వరరావు, దొడ్డిపట్ల సత్యలింగం, తమ్మళ్ళ వెంకటేశ్వర్లు, ఎం.డీ.జిందా తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల సమస్యల పరిష్కారానికి యూనిట్ అధికారులు కృషి చేయాలి

-ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్

భద్రాచలం, ప్రభాతవార్త: ఐటిడిఏ ద్వారా ప్రవేశపెడుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు, అదేవిధంగా సంబంధిత యూనిట్ అధికారులు కృషి చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్ అన్నారు. సోమవారం తన ఛాంబర్‌లో నిర్వహించిన గిరిజన దర్బార్‌లో మారుమూల ప్రాంతాల నుండి అర్జీలు సమర్పించడానికి వచ్చిన గిరిజనుల నుండి ఆయన అర్జీలు స్వీకరించి తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి యూనిట్ అధికారి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన అన్నారు. వచ్చిన ధరఖాస్తులలో కరెంటు మోటార్ కొరకు భూ సమస్యలు, ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు కొరకు ఇతర ఆర్థిక ప్రయోజనాల కొరకు గిరిజనులు ధరఖాస్తులను సమర్పించారని, గిరిజన దర్బార్‌లో సమర్పించిన అర్జీలను ప్రత్యేకమైన రిజిష్టర్‌లో ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసి అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలను వివిధ వారీగా సంక్షేమ పథకాలను అందించడానికి కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ డేవిడ్‌రాజ్, డీటీఆర్వో ఎఫ్ఆర్ శ్రీనివాస్ అగ్రికల్చర్ ఏడీ ఉదయ్‌భాస్కర్, ఏపీవో పవర్ మునీర్‌పాషా, మేనేజర్ ఆదినారాయణ, నాగభూషణం, కృష్ణార్జునరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## దళిత బంధు లబ్ధిదారులకు యూనిట్లను అందించాలి

**-దుమ్ముగూడెం ఎంపీడీవోకు వినతిపత్రం సమర్పించిన టీఆర్ఎస్ పార్టీ నాయకులు**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దళితులకు రెండవ విడతలో మంజూరైన దళిత బంధు పథకంలో లబ్ధిదారులకు నిధులు మంజూరు చేసి యూనిట్‌లను గ్రౌండింగ్ చేయాలని టీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రెండవ విడత దళితబంధు లబ్ధిదారులు దుమ్ముగూడెం ఎంపీడీవో ముత్యాలరావుకు సోమవారం ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ .. తెలంగాణ ప్రభుత్వం రెండవ విడత దళితబంధు పథకం ద్వారా అక్టోబర్ నెలలో లబ్ధిదారులను ఎంపిక చేసిందని, లబ్ధిదారులకు యూనిట్‌లను అందించి ప్రభుత్వం దళితులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత బంధు లబ్ధిదారులు కాల్వ పూర్ణయ్య, దామెర్ల శ్రీనివాసరావు, కొడుతూరి నాగరాజు, జిలకర గంగరాజు, దేగల రవి, ఈటె సమ్మయ్య, పిట్ట పూర్ణయ్య, రాయపూడి పుష్పరాజు, అనిల్, జెట్టి రామకృష్ణ, జెక్క రాజు, గణేష్, టీఆర్ఎస్ పార్టీ నాయకులు కెల్లా శేఖర్, నోముల రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## శిరిడి సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



శ్రీరామ జన్మభూమి అయిన అయోధ్యలో శ్రీరామలాల్ల ప్రాణప్రతిష్ట సందర్భంగా జూనియర్ కళాశాల సెంటర్ గల శ్రీషిరిడి సాయిబాబా వారి మందిరంలో సోమవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. వేద పారాయణ, అనంతరం తీర్ధ ప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రమేష్, ఆలయ అర్చకుడు శ్రీరామ్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## హోరెత్తిన రామనామం

**-చర్లలో ఘనంగా రథోత్సవం**

**-అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు**

*చర్ల, ప్రభాతవార్త :*

అయోధ్యలో బాలరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవాన్ని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా ప్రజలు పండుగ చేసుకున్నారు. అందులో భాగంగా రామాలయాలు ఆంజనేయస్వామి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ప్రతి పల్లెల్లో ప్రజలు రామనామ స్మరణ చేశారు. చర్ల మండలంలో అన్ని గ్రామాలలో ఇంటిపై జెండా కట్టుకుని తమ భక్తిభావాన్ని చాటారు. పాత చర్లలోని శ్రీసీతారామ భక్తాంజనేయ స్వామి వారి ఆలయ కమిటీ నేతృత్వంలో విశేష పూజలు చేశారు. అనంతరం శ్రీసీతారామ లక్ష్మణ సమేత ఆంజనేయ స్వామి విగ్రహ మూర్తులను రథంపై మండల కేంద్రంలో రథోత్సవం ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు రామనామ జపం చేశారు. భాణాసంచా డప్పు వాయిద్యాల నడుమ భక్తులు రథాన్ని లాగుతూ ముందుకు సాగారు. ఈ విశేష కార్యక్రమాన్ని చూసేందుకు జనం బారులు తీరారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## రామనామంతో మారు మోగిన రామాలయాలు

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*



అయోధ్యలో బాలరాముని ప్రతిష్టా మహోత్సవం సందర్భంగా నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయం నందు ఆలయ ప్రధాన అర్చకులు మురళీకృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో ఉదయం 5 గంటల నుండి సుప్రభాత సేవ, 7 గంటల నుండి స్వామి వారికి మహాభిషేకం, అలంకరణ, అర్చన కార్యక్రమాలు, భజన కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాద వినియోగం చేశారు. గ్రామ సెంటర్‌లో ఉన్న ఆంజనేయస్వామి విగ్రహానికి యువత ఆధ్వర్యంలో భారీ గజమాలను వేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణ మూర్తులను గ్రామ ప్రధాన వీధులలో మేళతాళాలతో, కోలాటాలతో యువత భారీ సంఖ్యలో హాజరై ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీ ఊరేగించారు. ఈ కార్యక్రమం ఆలయ కమిటీ, గ్రామపెద్దలు, మహిళలు, యువత, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కోటగుళ్లకు రూ.10వేలతో పూజా సామాగ్రి వితరణ

*గణపురం, జనవరి 22, ప్రభాతవార్త*



మండలకేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లకు గణపురం మండలకేంద్రానికి చెందిన మామిండ్ల లీల మల్లిఖార్జున గౌడ్ దంపతులు రూ.10వేలతో పూజా సామాగ్రిని సోమవారం అందజేశారు. మొదటవారు స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ అర్చకులు నరేష్ వారికి ఆశీర్వచనలు, తీర్థప్రసాదాలను అందజేశారు. ఆలయానికి పూజా సామాగ్రి అందజేసిన లీల మల్లిఖార్జున్ గౌడ్ దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## ఎంజీఎంలో అయోధ్య బాలరామ విగ్రహ ప్రతిష్టాపన వేడుకలు

*గణపురం, జనవరి 22, ప్రభాతవార్త*

మండలంలోని చెల్పూర్ ఎంజీఎం పాఠశాలలో అయోధ్యలోని బాలరామ విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా పాఠశాలలో వేడుకలు నిర్వహించారు. పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు వేదమంత్రాలు, మంగళ వాయిద్యాలు, హరిదాసుల కీర్తనలతో, రామనామ జపంతో, జైశ్రీరామ్ నినాదాలతో, రామకీర్తనలతో, రామలక్ష్మణ, హనుమాన్, సీత వేషాధారణలతో, జయజయ ధ్వానాల మధ్య అపురూప అధ్యాత్మిక శోభను ఆవిష్కృతం చేశారు. ఈసందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడారు. మంత్రాల్లో 'రామ' అనే రెండు అక్షరాలు మిక్కిలి శ్రేష్టమైనవి. ఎందుకంటే ఇది మహవిష్ణువు, పరమేశ్వరుడు కలిస్తే ఏర్పడిన దివ్యమంత్రం నోరు తెరిచి 'రా' అని చెప్పినప్పుడే పాపాలు నోటి ద్వారా బయటకు పోతాయని ఓ శ్లోకంలో ఉందని మళ్లీ 'మ' అని పిలిచినప్పుడు నోటిని మూసి బంధించడంతో తిరిగి తోకానికి ప్రవేశించవని విశ్వసిస్తారు అని రామ శబద్ధం గూర్చి గొప్పగా తెలియజేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్‌లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి, సిలివేరు శ్రీనివాస్, ప్రిన్సిపాల్ పెండ్యాల మధూకర్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## తూకంలో మోసం చేస్తే చర్యలు తప్పవు..

**-జిల్లా తూనికల కొలతల అధికారి శ్రీలత**

*గణపురం, జనవరి 22, ప్రభాతవార్త*



తూకంలో మోసం చేస్తే చర్యలు తప్పవని తూనికల కొలతల జిల్లా అధికారిణీ శ్రీలత అన్నారు. సోమవారం మండలకేంద్రంలో సంతను పరిశీలించి వినియోగదారులు కొనుగోలు చేస్తున్న కూరగాయాలు తదితర వస్తువులను వారు పరిశీలించారు. తూకంలో మోసం చేయొద్దని అన్నారు. ప్రతి ఒక్క వ్యాపారాలు కాంట, బాట్లకు తప్పకుండా ముద్ర వేసుకోవాలన్నారు. బాట్లకు ముద్ర వేసుకోకుంటే కేసులు నమోదు చేస్తామన్నారు. వినియోగదారుడు ఎంతో నమ్మకంతో కొనుగోలు చేస్తే వారి నుండి తక్కువ బాట్లు పెట్టడం లాంటిది జరుగుతున్నాయని, వినియోగదారులు ఆరోపిస్తున్నట్లు వారు తెలిపారు. వినియోగదారులకు నమ్మకం కలిగేలా ఉండాలన్నారు.

## ఘనంగా శ్రీరాముడి ప్రాణప్రతిష్ట ఉత్సవం

**-ఎస్సై ఆధ్వర్యంలో ఎల్ఈడి స్క్రీన్‌ల ఏర్పాటు**

*గణపురం, జనవరి 22, ప్రభాతవార్త*



అయోధ్య శ్రీరామ మందిరంలో రాముడి ప్రాణప్రతిష్ట మహోత్సవాన్ని పురస్కరించుకొని మండలకేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీపట్టాభి సీతారామస్వామి దేవాలయంలో సోమవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో హనుమాన్ సమేత సీతారామచంద్ర, లక్ష్మణులకు అభిషేకం, పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ ప్రాంగణంలో అయోధ్య లైవ్ టెలికాస్ట్ కోసం ఎల్ఈడి స్క్రీన్‌ను గణపురం ఎస్సై మచ్చ సాంభమూర్తి సుచరిత దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఉత్సవం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఎస్ఐ దంపతులు ప్రారంభించారు. కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో మహిళలు తరలి వచ్చి పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. శ్రీరామ భజనమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లి మందలించిందని కొడుకు ఆత్మహత్య

*గణపురం, జనవరి 22, ప్రభాతవార్త*



తల్లి మందలించిందని కుమారుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని చిలుకూరు గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు..మండలంలోని చెల్పూర్ గ్రామానికి చెందిన నిఖిల్(23)ను ఆదివారం చేను వద్దకు వెళ్లమని చెప్పగా నిఖిల్ వెళ్లలేదు. చెప్పిన పని చేయడం లేదని తల్లి మందలించగా మనస్థాపం చెందిన నిఖిల్ సోమవారం ఉదయం గ్రామ శివారులోని చెరువు వద్ద పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికుల సమాచారంతో చెరువు వద్దకు వెళ్లి చూడగా నిఖిల్ విగతజీవిగా పడి ఉండటంతో తల్లిదండ్రులు లబోదిబోమంటూ విలపించారు. మృతుడి తండ్రి రాజయ్య ఫిర్యాదు మేరకు ఎస్ఐ మచ్చ సాంభమూర్తి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.